నేటి కందం- నేటికి అందం

మిన్నగ లోక్ పాల్ బిల్లును
తిన్నగ దిద్దంగ తీరు తెన్నులు గూర్పన్
పన్నుగను నేత లొప్పగ
అన్నా విరమించె దీక్ష నందరు గోరన్

(9-4-11 అన్నాహజారే దీక్ష విరమించిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

సుంకాల యుద్ధంలో
షేర్ల విలువ పతనం
ప్రపంచాధిపత్యానికి
పరుగులెత్తే ఉగ్రతనం
దద్దరిల్లు విశ్వమంతా
ధరలు పెరిగి జనాలు
ఆర్థిక మాంద్యమింకా
అలుముకొనే క్షణాలు

చురక

-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 9-4-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:195 పేజీలు:6 వెల: రూ.1/-

తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం: వాతావరణ కేంద్రం

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ, రేపు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ఈ జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరోవైపు, బంగాళఖాతంలో అల్పపీడనం ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది.

ఇవాళ, రేపు ఎపిలోని కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. దీంతో ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల క్రింద నిలబడవద్దని సూచించింది. వర్షాల నేపథ్యంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులను ఆదేశించాయి. కాగా, ఇటీవల కురిసిన వర్షాలకు పలు ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. అకాల వర్షాలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

మారణహోమాన్ని సృష్టించిన దోషులకు ఉరే సరైన శిక్ష: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: మారణహోమాన్ని సృష్టించిన దోషులకు ఉరే సరైన శిక్ష అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దిల్ సుఖ్ నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్పందించిన కిషన్ రెడ్డి.. ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని చెప్పారు. 12 ఏళ్లుగా ఈ ఘటన ఓ పీడకలలా వెంటాడుతోందని, ఈ తీర్పుతో బాధిత కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నానని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు మేము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాట ఇచ్చారు.

దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు దోషులు ఐదుగురికి ఉరిశిక్ష

గతంలో ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పునే తెలంగాణ హైకోర్టు ఖరారు

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో గతంలో ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పునే తెలంగాణ హైకోర్టు ఖరారు చేసింది. పేలుళ్ల కేసులో దోషులుగా ఉన్న ఆ ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను సమర్థించింది. బాంబు పేలుళ్ల కేసులో దోషులుగా తేలిన ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు 2016లో ఉరిశిక్ష విధించింది. ఆ శిక్షను రద్దు చేయాలని కోరుతూ దోషులు తెలంగాణ హైకోర్టులో అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు.దోషుల అప్పీల్ పిటిషన్‌పై ఇప్పటికే విచారణ జరిపిన హైకోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. దోషుల పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు తెలిపింది. కాగా దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్ నగర్ బస్టాప్‌లో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మరణించారు. 131 మంది గాయపడ్డారు. ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ 2016 డిసెంబర్ 13న తీర్పు చెప్పింది .ఐదుగురు ముద్దాయిలు ఈ తీర్పును రద్దు చేయాలని హైకోర్టులో అప్పీలు చేశారు. ఇటీవల విచారణ పూర్తి చేసిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కే లక్ష్మణ్, జస్టిస్ పీ శ్రీసుధతో కూడిన ధర్మాసనం మంగళవారం తీర్పు చెప్పింది. అయితే ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ ఇంకా పరారీలోనే ఉన్నాడు.

ఎన్జీ కళాశాల మైదానంలో డ్రైనేజీ నిర్మాణం నిలిపివేయాలి : కట్టా శ్రీనివాస్

నల్లగొండ, ఏప్రిల్ 8: నల్లగొండ జిల్లాకే తలమానికమైన ఉన్నత విద్యా నిలయం, జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల(ఎన్జీ) మైదానంలో చుట్టుపక్కల కాలనీ నుంచి వచ్చే మురుగునీటి పారుదల కోసం డ్రైనేజీ కాల్వ నిర్మించడాన్ని తక్షణమే నిలిపియేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కట్ట శ్రీను మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా కళాశాల మైదానం ఆక్రమణకు గురైతుందన్నారు. దానికి తోడు చుట్టుపక్కల కాలనీల మురుగు నీరు కోసం కాలేజీ వాకింగ్ ట్రాక్ పక్కనే డ్రైనేజీ నిర్మిస్తుండడం సరైంది కాదన్నారు. తక్షణమే పనులను ఆపివేసి కళాశాల మైదానంలో నుంచి కాకుండా వేరే వైపు నుంచి నిర్మాణం చేపట్టాలన్నారు.

డ్రైనేజీ భవిష్యత్‌లో పొంగినట్లయితే కళాశాల క్రీడా ప్రాంగణం మురుగుమయమైతుందని, దీనివల్ల ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు. కొంతమంది నాయకులు, మున్సిపాలిటీ అధికారులు కళాశాల మైదానాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మున్సిపల్ అధికారులు కళాశాల భూమి విషయంలో అతిగా జోక్యం చేసుకుని ప్రిన్సిపల్ అధికారానికి అడ్డుపడుతున్నారని ఈ చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎన్‌వీ నల్లగొండ పట్టణాధ్యక్షుడు అంబటి ప్రణీత్, బీఆర్ఎస్‌వీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు జెట్టి శివప్రసాద్, టీఎస్ జేఏసి రాష్ట్ర కన్వీనర్ కత్తుల వంశీ ఉన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను సక్సెస్ చేద్దాం.. ఉప్పల్ ఎమ్మెల్యే పిలుపు

కాప్రా ఏప్రిల్ 8: బీఆర్ఎస్ రజతోత్సవంలో భాగంగా ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. సైనిక్‌పురిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేకతను వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలని అన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ జెండాను ఎగురవేయాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి బీఆర్ఎన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున వరంగల్ సభకు రావాలని పిలుపునిచ్చారు.

తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన విఫలమైందని బండారి లక్ష్మారెడ్డి విమర్శించారు. హైడ్రా పేరుతో పేద ప్రజల జీవితాలను నాశనం చేసిందని.. భూముల అమ్మకాల పేరుతో మూగజీవాల ఉసురు పోసుకున్నాడని మండిపడ్డారు. ఆ మూగజీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవని అన్నారు. రుణమాఫీ చేస్తానని చెప్పి సగం రుణం మాఫీ చేసి చేతులు ఎత్తేసిందని పేర్కొన్నారు. వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టిన సొమ్ములు రూ.13వేల కోట్లు, రుణమాఫీ చేసింది రూ.14వేల కోట్లు అని చెప్పారు. అంటే రైతుబంధును ఎగ్గొట్టి సగం రుణమాఫీ చేసిందని దుయ్యబట్టారు.

బీసీలపై కవిత మొసలి కన్నీరు

-టిఆర్ఎస్ ప్రభుత్వంలో పూలే విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదో!
- ఎమ్మెల్సీ కవిత వైఖరి చూస్తుంటే చంపినోడే సంతాపం తెలిపినట్టుంది
-బిఆర్ఎస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బీసీని నియమించాలి
-బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానని కెసిఆర్ చేత కవిత ప్రకటింప చేయాలి
- కల్వకుంట్ల కవిత దీక్ష పై విరుచుకపడ్డ జాజుల శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అసెంబ్లీలో కాదు హైదరాబాద్ నడి ఒడ్డున పూలే స్మృతి వనాన్ని ఏర్పాటు చేసి అందులో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలిగత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో పూలే విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదో ముందు కవిత బీసీలకు సమాధానం చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కవిత దీక్ష పై జాజుల శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్తాయి లో విరుచుకపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వైఖరి చూస్తుంటే చంపినోడే సంతాపం తెలిపినట్టుంది బిఆర్ఎస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బీసీని నియమించాలి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానని కెసిఆర్ చేత కవిత ప్రకటింప చేయాలని డిమాండ్ చేశారు. బీసీలపై కవిత మొసలి కన్నీరును బీసీలు ఎప్పటికీ నమ్మరు పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బీసీలకు సమయం ఇవ్వని ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎన్ పార్టీలో ఉన్న బీసీలను అణచివేయడానికే వారి నోరు మూయించడానికే బీసీ రాగం ఎత్తుకుంటున్న కవితఢిల్లీ లో జరిగిన బీసీల పోరు గర్జన పై కవిత కించపరుస్తూ మాట్లాడాడన్నీ తీవ్రంగా ఖండించారు. కవిత చేసే ధర్నాలకు బిఆర్ఎస్ పార్టీలోని బీసీ నేతల మద్దతు లేనే లేదు అందుకే ఆమె చేసిన ధర్నాలలో టిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నేతలు ఎవరు పాల్గొనడం లేదు బీసీల పోరాటానికి కవిత మద్దతు అవసరం లేదు బీసీలకు అండగా ఉంటానని అనడం అంటే గొర్రెల మందకు తోడేళ్లు కాపలా ఉన్నట్టు ఉంటుందని ఎద్దేవా చేశారు. బీసీ సమస్యలపై బిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నేతలు పోరాటం చేస్తే వారికి మద్దతుగా నిలబడతాం బీసీల గురించి కవిత మొదటగా మాట్లాడాలంటే కులగననలో పాల్గొనని, బీసీ బిల్లుకు మద్దతు తెలుపని తన తండ్రి కేసీఆర్ ను మొదటిగా కవిత నిలదీయాలన్నారు. ఏప్రిల్ 11న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. హైదరాబాదులోని సచివాలయం దగ్గరలో రెండు ఎకరాలలో జ్యోతిబాపూలే శృతి వనం ఏర్పాటు చేసి పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని, పార్లమెంటు ఆవరణలో పూలే దంపతుల విగ్రహాలను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టింప చేయాలని, జాతీయ మరియు రాష్ట్ర ప్రాజెక్టులకు ఎయిర్ పోర్టులు, నేషనల్ పార్కులకు మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

తెలుగు యూనివర్సిటీలో పుస్తక ప్రదర్శన.. 60 శాతం వరకు రాయితీ

హైదరాబాద్, ఏప్రిల్ 8: పుస్తక పఠనంతో జ్ఞానాన్ని పెంచుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య వెల్దండి నిత్యానందరావు అన్నారు. నాంపల్లిలోని తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో గల ప్రచురణ విభాగం ముద్రించిన గ్రంథాలను ప్రత్యేక రాయితీతో విక్రయించేందుకు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను నిత్యానందరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. పుస్తకాలను చదివడం ద్వారా సముపార్జించిన జ్ఞానంతో కొత్త ఆలోచనలతో ఎంతో ఎత్తుకు ఎదగవచ్చని నేటి తరానికి సూచించారు.

ఈ నెల 17వ తేదీవరకు పుస్తక ప్రదర్శన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని డిప్యూటీ రిజిస్ట్రార్ ఎఎన్ జగదీష్ పేర్కొన్నారు. పుస్తకాలపై 60 శాతం వరకు ప్రత్యేక రాయితీ ఉంటుందని ప్రచురణల విభాగం సంచాలకులు ఎంవి ఆదిలక్ష్మి తెలిపారు. వర్సిటీ సహాయ సంచాలకులు బి శ్రీనివాస్‌గౌడ్, ప్రచురణ విభాగం సూపరిండెంట్ రాజ్‌కుమార్, యాదయ్య, ప్రవీణ్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడే రాజకీయాలు.. ప్రజల అభివృద్ధే ధ్యేయం : కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, ఏప్రిల్ 8: కొడిమ్యాల మండల కేంద్రంలో రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఇవాళ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కొడిమ్యాల మండలాన్ని ,చొప్పదండి నియోజకవర్గాన్ని, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తరువాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు రూ.65 లక్షల నిధులతో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. కొడిమ్యాల మండల పార్లమెంట్ కేంద్రంలో 3 కోట్ల 50 లక్షల రూపాయల కేంద్ర నిధులతో వివిధ రోడ్లు, అభివృద్ధి పనులను ప్రారంభించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తున్నాం. అందులో భాగంగా రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటదో చూపిస్తాం అన్నారు బండి సంజయ్. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. అందుకోసం రాబోయే రోజుల్లో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు పూడూర్ బస్టాండ్ నుండి కొడిమ్యాల అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ మండల అధ్యక్షులు బండ నరసింహారెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి కొడిమ్యాల తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత నర్సింహారెడ్డి, బీజేపీ మండల నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, నాంపల్లి రాజేశం శ్రీనివాస్ రెడ్డి, బైరి హరీష్ బండ, లింగారెడ్డి, బుచ్చి రాములు, శేఖర్, శోభన్, మచ్చ రాజు, రాకేష్, భూమేష్, చిరంజీవి, మహేందర్, నాగరాజు, ప్రశాంత్, సాయిబాబా, బల్కం రాజు, పులి తిరుపతి, శ్రీను, విక్రమ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్ దారుణ హత్య

హైదరాబాద్, ఏప్రిల్ 8: : అనుమానాస్పద స్థితిలో ఆటో డ్రైవర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కోలా సత్యనారాయణ కథనం ప్రకారం.. బండ్లగూడకు చెందిన మహమ్మద్ అస్లాం (22) వృత్తి రీత్యా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన అస్లాం సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ కొనసాగిస్తుండగా, సంతోష్ నగర్ డిబిషా దర్గా సమీపంలోని స్మశాన వాటిక వద్ద రక్తపు మడుగులో యువకుడు పడినట్లు సంతోష్ నగర్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని రక్తం మడుగులో పడి ఉన్న యువకుడిని ఆటో డ్రైవర్ అస్లాంగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. అస్లాం హత్యకు ఫైజల్ అనే వ్యక్తి కారణమంటూ మృతుడి తల్లి రెహనా బేగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు హత్యకు గల కారణాలపై విశ్లేషిస్తున్నామని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామనితెలిపారు.

11 నుంచి 14 వరకు ఎంజీయూలో మహనీయుల జయంతి ఉత్సవాలు

నల్గొండ, ఏప్రిల్ 8: మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, భారత ఉప రాష్ట్రపతి బాబు జగ్జీవన్ రామ్ అడుగు జాడల్లో విద్యార్థులు ముందుకు సాగాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం వర్సిటీలోని తన ఛాంబర్ లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అలవాల రవితో కలిసి యూనివర్సిటీ స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోనే నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యూనివర్సిటీలో ఈనెల 11 నుంచి 14 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులంతా ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థులు ఈ నంబర్లలో 9885939289, 9490807300 సంప్రదించవచ్చు. లేదా యూనివర్సిటీ పని వేళలు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల లోపు నిర్వహణ కమిటీ సభ్యులను స్వయంగా కలిసి వివరాలు తెలుసుకోవచ్చు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఉత్సవాల చైర్మన్ యూనివర్సిటీ సోషల్ సైన్ డిపార్ట్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి, స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ హరీశ్‌కుమార్, యూనివర్సిటీ కాంపిటేటివ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ కె.శ్రీదేవి, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ, సుధారాణి, ప్రేమ్‌సాగర్, సబీనా హెరాల్డ్, సైన్స్ కళాశాల ప్రొఫెసర్ ఎం.వసంత పాల్గొన్నారు.

నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు : జడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు

నల్గొండ, ఏప్రిల్ 8: మండల పరిషత్ నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని నల్లగొండ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు అన్నారు. వార్షిక పరిశీలనలో భాగంగా మంగళవారం కట్టంగూర్ ఎంపీడీఓ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ప్రాణాళికయుతంగా ఖర్చు చేయాలన్నారు. ఖర్చుల వివరాలను రికార్డుల రూపంలో నమోదు చేయడంతో పాటు గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.మురుగు కాల్వలు, మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి పారిశుధ్య సమస్యను పరిష్కరించాలన్నారు. సమయ పాలన పాటించాలని అధికారులకు, కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్ రావు, ఇన్‌చార్జి ఎంపీఓ చింతమల చలపతి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

పరాక్రమానికి ప్రతీకలు సిఆర్‌పిఎఫ్ దళాలు

(09 ఏప్రిల్ "సిఆర్‌పిఎఫ్ పరాక్రమ దినం" సందర్భంగా)

భారత హోమం మంత్రిత్వ శాఖ పరిధిలో విశేష సేవలు అందిస్తున్న కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ లేదా సిఆర్‌పిఎఫ్ దళం 27 జూలై 1939లో ఏర్పడగా, 1949లే పార్లమెంట్‌లో సిఆర్‌పిఎఫ్ చట్టం ద్వారా స్థాపించబడింది. దేశంలో శాంతి భద్రతలు, సంఘ విద్రోహ శక్తులను కట్టడి చేయడం, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరు చేయడంతో పాటు విపత్తు నివారణ లేదా విపత్తుల సమయంలో ఆస్తి ప్రాణ నష్టాలను తగ్గించడం లాంటి ప్రధాన విధులను అంకిత భావంతో నిర్వహిస్తున్నాయి. "సేవలు – విధేయత" లేదా "సర్వీస్ అండ్ లాయల్టీ" అనే నినాదంతో ఏర్పడిన సిఆర్‌పిఎఫ్‌లో ప్రస్తుతం 246 బటాలియన్లు, 293 కార్యనిర్వాహక బటాలియన్లు, 5 విఐపీల భద్రత బటాలియన్లు, 15 ఆర్ఏఎఫ్ బటాలుయన్లు, 10 కోబ్రా బటాలియన్లు, 5 సిగ్నల్ బటాలియన్లు,, ఒక పార్లమెంట్ డ్యూటీ గ్రూపు ఉన్నాయి. వీటికి తోడుగా 43 గ్రూపు సెంటర్లు, 22 శిక్షణ సంస్థలు, 3 సెంట్రల్ వెపన్ స్టోర్స్, 7 అమ్యునిషన్ స్టోర్లు, 100–పడకల ఆసుపత్రులు 4, 50–పడకల ఆసుపత్రులు 18, ఫీల్డ్ ఆసుపత్రులు 06 ఉన్నాయి. నేడు సిఆర్‌పిఎఫ్ విభాగంలో 3,24,093 మంది వివిధ హోదాలు కలిగిన సిబ్బంది లేదా జవాన్లు ఉన్నారు.

సిఆర్‌పిఎఫ్ పరాక్రమ దినం:

09 ఏప్రిల్ 1965న గుజరాత్ సరిహద్దుల్లోని రన్ ఆఫ్ కచ్చ్ ప్రాంతంలోని ఉన్న ఆర్మీకి చెందిన 'సర్దార్ పోస్ట్'ను ఆకస్మికంగా ఆక్రమించేందుకు పాకిస్థానీ ఆర్మీ బ్రిగేడ్ చేసిన ప్రయత్నాలను వెంటనే పసి గట్టిన సిఆర్‌పిఎఫ్‌కు చెందిన కొద్ది మంది జవాన్లు మెరుపు వేగంతో ప్రతి చర్య దాడి చేయడంతో 34 మంది పాక్ జవాన్లు చనిపోగా, మన సిఆర్‌పిఎఫ్ జవాన్లు ఆరుగురు ప్రాణాలు అర్పించి అమరత్వం పొందారు.

ఇలా తెలిసారి ఒక పాకిస్థానీ జవాన్లు చేసిన ఆకస్మిక దాడిని తిప్పికొట్టిన వీరులుగా మన సిఆర్‌పిఎఫ్ దళాలు చూపిన పరాక్రమానికి గుర్తుగా ప్రతి ఏట 09 ఏప్రిల్‌న దేశవ్యాప్తంగా "సిఆర్‌పిఎఫ్ పరాక్రమ లేదా శౌర్య దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.

దేశ భద్రత విషయంలో అంకితభావం, త్యాగం, తెగువ అరుదైన పరాక్రమాన్ని ప్రదర్శించిన సిఆర్‌పిఎఫ్ దళాలకు కృతజ్ఞతలు తెలియజేయడం, ఆ దళాల కవాతులు నిర్వహించడం, పరాక్రమం చూపిన జవాన్లకు అవార్డులు అందించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

13 డిసెంబరు 2001 న పార్లమెంట్‌పై ఉగ్రవాదులు చేసిన దాడిని తిప్పికొట్టిన సిఆర్‌పిఎఫ్ దళాల అత్యంత ధైర్య సాహసాలు, పరాక్రమాలను ప్రస్తుతించడం, అమరులకు నివాళులు అర్పించడం, జవాన్లకు శుభాకాంక్షలు తెలియజేయడం మన కనీస కర్తవ్యం.

ఈ విధులకు తోడుగా ఐరాస కేటాయించిన విధుల్లో భాగంగా శ్రీలంక, హైతీ, కాసావో, లైబేరియా లాంటి దేశాల్లో కూడా విధులను నిర్వహించిన సిఆర్‌పిఎఫ్‌కు ఈ శుభ వేళ శుభాకాంక్షలు తెలియజేద్దాం.

–డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

త్రివిధ దళాల మహిళా సైనికులు 55 రోజుల సాహస యాత్ర.. 'సముద్ర ప్రదక్షిణ'కు శ్రీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:త్రివిధ దళాలకు చెందిన, అందరూ మహిళలే సభ్యులుగా ఉన్న బృందం తలపెట్టిన "సముద్ర ప్రదక్షిణ" సాహస యాత్రను మిలిటరీ ఇంజినీరింగ్ కాలేజి కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే రమేశ్ ముంబయిలోని కొలాబాలో గల ఇండియన్ నావల్ వాటర్‌మన్‌షిప్ ట్రైనింగ్ సెంటర్ నుంచి ఈ రోజు ప్రారంభించారు. భారతీయ సైనిక, నౌకా, వైమానిక దళాలకు చెందిన 12 మంది మహిళా సభ్యుల బృందం ఈ సాహస యాత్ర లో పాల్గొంటోంది. ఈ బృందం ముంబయి నుంచి నీషెల్స్ కు చేరుకొని ముంబయికి తిరుగుప్రయాణమై సుమారు 4,000 నాటికల్ మైళ్ల దూరాన్ని 55 రోజులలో చుట్టిరావాల్సిన సవాలును స్వీకరించింది. ఏఐఎస్‌వీ త్రివేణిలో ఈ బృందం బయలుదేరి వెళ్లింది.

ఈ మార్గదర్శక కార్యక్రమం నారీ శక్తి అజేయ స్ఫూర్తిని చాటిచెప్తూ, సముద్ర సంబంధిత ప్రయత్నాల్లో లైంగిక సమానత్వాన్ని ప్రోత్సహించాలని ధ్యేయంగా పెట్టుకొంది. 2026లో చేపట్టాలని పథకం వేసిన మరో మహత్వాకాంక్షయుక్త నౌకాయాత్రకు సన్నాహక దశగా కూడా ఈ సాహస యాత్ర పేరు తెచ్చుకోబోతోంది.మొత్తం 41 మంది ఔత్సాహిక వాలంటీర్లలో నుంచి ఎంపిక చేసిన 12 మంది మహిళా అధికారులకు నౌకలో సముద్రయానానికి సంబంధించి కఠిన శిక్షణ ఇచ్చారు. వారు ఇప్పుడిక ప్రమాదభరిత నౌకాయానానికి సన్నద్ధమయ్యారు. వారు అంతర్జాతీయ సముద్ర జలాల్లో ప్రయాణించి తమ ధీరత్వాన్ని, సాహసాన్ని, దృఢ సంకల్పాన్ని రుజువుచేయనున్నారు. ఈ నావికురాళ్ల బృందం ఇప్పటికే శిక్షణ ప్రధానమైన అనేక సాహస యాత్రలలో పాల్గొని అనుభవాన్ని సంపాదించింది. సంక్లిష్ట స్థితులకు ఎదురొడ్డి నిలవడం, దగ్గరి ప్రాంతాలతోపాటు దూర ప్రాంతాలకు, అలాగే సుదూరాన ఉన్న ప్రాంతాలకు పగలనక రాత్రనక వెళ్లి అక్కడ నుంచి వెనుకకు తిరిగి రావడం వంటివి ఈ శిక్షణ ప్రధాన సాహస యాత్రల్లో భాగంగా ఉన్నాయి. వాతావరణ సవాళ్లకు, చిన్న విహార నౌక (యాట్)లో యాంత్రికంగా తలెత్తే సమస్యలను వీరు ధీటుగా తట్టుకొని, ఆ సమస్యలను అధిగమించ డంతో పాటు శారీరక అలసటను కూడా జయించగలిగారు.

ఏప్రిల్ 9న న్యూఢిల్లీలో నవ్కార్ మహామంత్ర దివస్ కార్యక్రమంలో పాల్గొననున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఏప్రిల్ 9వ తేదీన ఉదయం 8 గంటలకు న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే నవ్కార్ మహామంత్ర దివస్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఆయన సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు

నవ్కార్ మహామంత్ర దివస్ అనేది జైనమతంలో అత్యంత గౌరవప్రదమైన, సార్వజనీన మంత్రం అయిన నవ్కార్ మహామంత్రాన్ని సామూహికంగా జపించడం ద్వారా ప్రజలను ఏకం చేయడానికి ప్రయత్నించే ఆధ్యాత్మిక సామరస్యం, నైతిక స్పృహతో కూడిన ముఖ్యమైన కార్యక్రమం. అహింస, వినయం, ఆధ్యాత్మిక ఔన్నత్యం అనే సూత్రాలతో కూడిన ఈ మంత్రం జ్ఞానోదయం పొందిన మహనీయుల సద్గుణాలకు నివాళులర్పిస్తుంది. అంతర్గత పరివర్తనను ప్రేరేపిస్తుంది. ఈ కార్యక్రమం ప్రతి వ్యక్తిలో ఆత్మశుద్ధి, సహనశీలత, సమష్టి శ్రేయస్సు వంటి విలువలను అలవరచుకునేలా ప్రోత్సహిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 108కి పైగా దేశాల ప్రజలు శాంతి, ఐక్యత కోసం ఈ అంతర్జాతీయ సామూహిక మంత్రోచ్చారణలో పాల్గొంటారు.

మోడీ సారథ్యంలో పెరిగిన ఎకనామిక్ గ్రోత్.. కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్..

–గ్లోబల్ ఎకానమీలో మూడో స్థానం..
–వికసిత్ భారత్ తో 2047 కి అగ్రస్థానం..
–భారత్ వైపు చూస్తున్న ప్రపంచ దేశాలు
–వృద్ధిరేటులో ముందంజలో ఉన్న గుజరాత్,ఏపీ
–మోడీ ముందు చూపు సంస్కరణలతోనే అభివృద్ధిలో పరుగులు
–విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్
–ప్రారంభమైన ప్రాంతీయ పాస్పోర్ట్ కార్యాలయం..
–పూర్తిస్థాయిలో ఆధునీకరించిన
పాస్ పోర్ట్ సేవ కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు..

అమరావతి, ఏప్రిల్ 8:ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే విధంగా ఎకనామిక్ గ్రోత్ వేగంగా పెరుగుతోందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ పేర్కొన్నారు. గ్లోబల్ ఎకానమీలో మూడో స్థానంలో ఉన్న భారత్, వికసిత్ భారత్ లో భాగంగా 2047 కి అగ్రస్థానంలోకి వస్తుందన్నారు. ప్రధాని మోడీ ముందుచూపు సంస్కరణల కారణంగా అభివృద్ధిలో పరుగులు తీస్తున్నామని, అందుకే భారత్ లో పెట్టుబడి పెట్టేందుకు విదేశీ పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలివస్తున్నట్లు చెప్పారు. వృద్ధిరేటులో గుజరాత్ తో పాటు ఏపీ ముందంజలో ఉందన్న ఆయన ఎన్డీఏ సాధ్యంలో ఏపీ మరింత పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

విజయవాడలో స్టాలిన్ సెంట్రల్ మాల్ లో పూర్తిస్థాయిలో ఆధునీకరించిన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్, ఎంపీ కేసినేని శివనాథ్, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవ చేయడానికే ఉన్నారనీ, ప్రజల సమస్యలు పరిష్కారం కోసం తాము ఎప్పుడూ పనిచేస్తూ ఉంటామన్నారు. పాస్ పోర్ట్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల యువత అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. దేశంలోనే చాలా రాష్ట్రాల్లో అనేక అవకాశాలు ఉన్నాయనీ, హార్డ్ వర్కు చేసే వారికి ఎప్పుడూ అవకాశాలు ఉంటాయన్నారు.

ప్రస్తుతం ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసిందంటే ప్రధాని మోడీనే కారణమన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఐటి పరంగా కూడా దేశం అభివృద్ధి చెందిందనీ, మోడీ నాయకత్వాన్ని, ఆయన పనితీరును ప్రపంచ దేశాలు ప్రశంసిస్తున్నాయనీ తెలిపారు. మనం అమలు చేస్తున్న టెక్నాలజీని ఇతర దేశాలు ఆదర్శంగా తీసుకున్నాయనీ, ప్రపంచంలో మన దేశం గ్లోబల్ ఎకానమి పరంగా మూడో స్థానంలో నిలిచామని చెప్పారు. గుజరాత్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు వృద్ధి రేటులో ముందంజలో ఉన్నాయనీ, గుంటూరు టూ జర్మనీ, నెల్లూరు టూ న్యూయార్క్ వరకు ప్రపంచం మొత్తం మన వాళ్లు ఉన్నారన్నారు. రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయం లోనే ప్రింటింగ్, ఇతర అన్ని రకాల సేవలు ఇక్కడ నుంచే అందిస్తారనీ, రోజులు ఐదు వందల దరఖాస్తులు నుండి వెయ్యి దరఖాస్తు లకు పెరిగాయనీ తెలిపారు. సెంట్రల్ పాస్పోర్ట్ కార్యాలయం కోసం రెండు ఎకరాలు కేటాయించిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఏపీలో రూ. 80 వేల కోట్లతో పెట్రోలియం రిఫైనరీ కాంప్లెక్స్ : కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:పెట్రోలియం రంగంలో అనేక రాష్ట్రాల్లో పెట్టుబడులు వస్తున్నాయనీ.. అవకాశాలు వినియోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. కొత్త ఢిల్లీలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఏపీలో రూ.80 వేల కోట్లతో రిఫైనరీ రాబోతోందని వెల్లడించారు. గతంలో 27 దేశాల నుంచి ముడి చమురు దిగుమతి చేసుకునే వాళ్లమని,. ఇప్పుడు 40 దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని పేర్కొన్నారు. ముడి చమురు ధరలు తగ్గినప్పుడు కొనుగోలు చేసి.. ఎక్కువ నిల్వ చేస్తామని వెల్లడించారు.. ప్రస్తుతం ఒక్కో బ్యారల్ ముడి చమురు 60 డాలర్ల వరకు ఉంది అని కేంద్ర మంత్రి తెలిపారు.

టీడీపీలో భగ్గుమన్న విభేదాలు.. ఎమ్మెల్సీ పై దాడికి యత్నం

–ఇంచార్జ్ మంత్రి సాక్షిగా ఎమ్మెల్సీ పై దాడికి యత్నం

అమరావతి, ఏప్రిల్ 8:పులివెందులలో టీడీపీ నాయకుల మధ్య విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. శాసన మండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డిపై పార్థసారధి రెడ్డి వర్గం దాడికి ప్రయత్నించారు మంగళవారం పట్టణంలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ లో పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఇంచార్జ్ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి)లు హాజరయ్యారు.

సమావేశం ప్రారంభం అవుతుండగా పార్థసారధి రెడ్డి సోదరుడు శేషారెడ్డి ఒక్కసారిగా రాంగోపాల్ రెడ్డిపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా సమావేశం రసాభాసగా మారింది. కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మ సాక్షిగా ఇరువర్గాలు బాహా బాహీకి దిగారు. రాంగోపాల్ రెడ్డి వర్గం, పార్థసారథి రెడ్డి వర్గం చాలా సంవత్సరాలుగా వర్గ విభేదాలున్నాయి.

జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పులివెందుల నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవిలు ఇరువర్గాలను శాంతింపజేశారు. దీంతో సర్వసభ్య సమావేశం యధావిధిగా కొనసాగింది.

కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8 నుంచి 22 వరకూ 7వ పోషణ్ పక్షోత్సవాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:పోషకాహార లోపాన్ని సరిదిద్దాలన్న ప్రభుత్వ సంకల్పంలో భాగంగా కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఈ నెల 8 నుంచి 22 వరకూ 7వ పోషణ్ పఖ్వాడాను నిర్వహిస్తున్నారు. పసికందుల తొలి 1000 రోజులపై ప్రత్యేక శ్రద్ధ, పోషణ్ ట్రాకర్ లోని లబ్ధిదారు లేదా పౌరుల సౌలభ్యాన్ని గురించి అవగాహన పెంపు, సీఎంఏఎం ద్వారా పోషకాహార లోపాల నివారణ, బాలల్లో ఊబకాయాన్ని నివారించేందుకు ఆరోగ్యకర జీవనశైలి పరిచయం అనే నాలుగు ఇతివృత్తాలపై పోషణ్ పఖ్వాడా దృష్టి సారిస్తోంది.

ప్రధానమంత్రి ప్రారంభించిన ప్రతిష్ఠాత్మక పోషణ్ అభియాన్ కార్యక్రమం పోషకాహార లోపాలని సవరించే లక్ష్యంతో పనిచేస్తూ, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, కిశోర బాలికలు, 6 సంవత్సరాల కన్నా తక్కువ వయసున్న వారికి పౌష్టికాహారం అందించడం వల్ల మెరుగైన ఆరోగ్యాన్ని సాకారం చేస్తోంది. ఇక ఈ యేటి పోషణ్ పఖ్వాడా మూల వనరులు, పంపిణీ, అనుసంధానం, ఫలితాలను బలోపేతం చేస్తుంది. విస్తృత మిషన్ సక్షమ్, పోషణ్ 2.0 లో భాగంగా ఈ యేటి కార్యక్రమం ఆరోగ్యం మెరుగుదల, శ్రేయస్సు, రోగాలు, పోషకాహార లోపాలను తట్టుకునే సామర్థ్యాల పెంపుపై దృష్టి కేంద్రీకరిస్తుంది.

పోషన్ పఖ్వాడా తొలిరోజున (ఏప్రిల్ 8 న) 18 నహా మంత్రిత్వశాఖల అధికారులు, రాష్ట్రాల మహిళా శిశు సంక్షేమ అధికారులు, వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అంగన్వాడీ కార్యకర్తలనుద్దేశించి కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీమతి సావిత్రీ ఠాకూర్ మధ్యాహ్నం 12 గంటలకు అంతర్జాలం ద్వారా ప్రసంగిస్తారు.

అరుణాచల్ ప్రదేశ్ లో మహిళలు, బాలలకు పౌష్టికాహార పరమైన మద్దతును బలోపేతం చేసే ఉద్దేశంతో అమలవుతున్న పథకాలను పరిశీలించేందుకు పోషన్ పఖ్వాడా తొలి వారంలో కేంద్రమంత్రి శ్రీమతి అన్నపూర్ణాదేవి ఆ రాష్ట్రంలో పర్యటిస్తారు. సంక్షేమ సేవల మెరుగుదల ద్వారా నిస్సహాయ సమూహాలకు రక్షణ కల్పించి వారి క్షేమానికై పాటుపడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మంత్రి పర్యటన ఏర్పాటయ్యింది.

ఈ పోషణ్ పఖ్వాడా సంచిక కచ్చితమైన సత్ఫలితాలు సాధించాలన్న ఉద్దేశంతో అమలవుతోంది. గ్రామ, బ్లాక్, జిల్లా స్థాయిల్లో ఇంటింటి ప్రచారం, సామాజిక కార్యక్రమాలు, లబ్ధిదారుల గుర్తింపు వంటి కార్యక్రమాల ద్వారా వివిధ భాగస్వామ్య పక్షాలను ఒక దగ్గరికి చేర్చి, క్షేత్ర స్థాయిలో మెరుగైన పౌష్టికాహార ఫలితాలను సాధించాలని పథకం తలపెట్టింది.

సమగ్ర పోషకాహారం, పసి కందులకు తల్లులు చనుబాలు అందించడం, పసిపిల్లలకు ఇతర ఆహారం అందజేత, పోషణ్ ట్రాకర్ లోని సౌలభ్యాలను లబ్ధిదారులు, లేదా పౌరులకు పరిచయం చేయడం, తద్వారా వారికి సాధికారత కల్పించి కార్యక్రమంలో భాగస్వాములను చేయడం అనే లక్ష్యాలను కలిగి ఉంది.

పోషణ్ అభియాన్ ప్రారంభించాక ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా ఆరు పోషణ్ పఖ్వాడా సంచికలు విజయవంతంగా అమలయ్యాయి. పోషణ్ పఖ్వాడా సందర్భంలో ఏర్పాటు చేసే జన్ ఆందోళన్ (ప్రజా భాగస్వామ్య) కార్యకలాపాలు కేవలం మహిళా శిశు సంక్షేమ శాఖకే పరిమితమవడం లేదు. గ్రామీణాభివృద్ధి శాఖ, కుటుంబ, ఆరోగ్య మంత్రిత్వశాఖ, జలశక్తి శాఖ, పంచాయితీ రాజ్, విద్యాశాఖ వంటి శాఖలు కూడా పలు కార్యక్రమాలను నిర్వహించడం పరిపాటిగా మారింది. పోషణ్ పఖ్ వాడా–2025లో భాగంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు నిర్వహించే కార్యక్రమాలు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తున్నాయి.

కార్యక్రమంలో సమాజాన్ని విస్తృత స్థాయిలో భాగస్వామిని చేయడం ద్వారా పోషణ్ పఖ్ వాడా– వ్యక్తుల, సమాజ, జాతీయ స్థాయిలో పోషకాహార ప్రాముఖ్యాన్ని గురించి అవగాహన పెంచాలన్న లక్ష్యాన్ని కొనసాగిస్తోంది. ప్రధానమంత్రి ఆశయాలకి అనుగుణంగా సుపోషిత్ భారత్ సాధనకై కృషి చేస్తోంది.

కియా కంపెనీలో 900కారు ఇంజన్లు మాయం..

అమరావతి, ఏప్రిల్ 8: ఆంధ్రప్రదేశ్ లోని కియా కార్ల కంపెనీలో భారీ దొంగతనం జరిగినట్లు తెలుస్తోంది. కంపెనీలో దాదాపు 900 కారు ఇంజన్లు కనిపించడం లేదని యాజమాన్యం పోలీసులను ఆశ్రయించింది. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు.. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని కియా కంపెనీలో తయారయ్యే కార్లకు అవసరమైన విడిభాగాలు వేర్వేరు ప్రాంతాల నుంచి వస్తాయి. ఇంజన్లు తమిళనాడు నుంచి వస్తాయి. అక్కడి నుంచి వస్తుండగా మార్గమధ్యలో చోరీకి గురయ్యాయా లేక పరిశ్రమలోనే దొంగతనం జరిగిందా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు.

ఈ చోరీకి సంబంధించి గత నెల 19న కంపెనీ ప్రతినిధులు పోలీసులను ఆశ్రయించారు. తొలుత ఫిర్యాదు లేకుండా విచారణ జరిపించాలని కోరగా.. లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తేనే దర్యాప్తు చేపడతామని పోలీసులు స్పష్టం చేశారు. దీంతో కంపెనీ ప్రతినిధులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కియా కంపెనీలో కారు ఇంజన్ల చోరీపై పోలీసులు ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించారని, దర్యాప్తు కూడా పూర్తయిందని సమాచారం. పోలీసు ఉన్నతాధికారులు త్వరలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

కోఠి మహిళా విశ్వ విద్యాలయం కాంట్రాక్ట్ అధ్యాపకుల ఆందోళన

హైదరాబాద్, ఏప్రిల్ 8: కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు తరగతులు బహిష్కరించి క్యాంపస్‌లోని బ్రిటిష్ రెసిడెన్సి వద్ద ఆందోళనకు దిగారు. కొత్తగా అధ్యాపకుల నియామకాల కోసం ఇచ్చిన జీవో 21ను రద్దు చేసి? రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వ విద్యాలయాలలో పని చేస్తున్న 1270 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని మహిళ విశ్వవిద్యాలయం కాంట్రాక్ట్ అధ్యాపకుల జేఏసీ కన్వీనర్ ఉపేందర్ రావు డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 21ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

అనంతరం ఉపేందర్ రావు మాట్లాడుతూ.. నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్లను భర్తీ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంట్రాక్టు అధ్యాపకుల సేవలను పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే కొత్త నియామకాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో గత 25 నుంచి 30 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో సేవలందిస్తున్న అధ్యాపకులు చాలీచాలని జీతాలతో పని చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం రెగ్యులర్ అధ్యాపకుల సంఖ్య సుమారు 700 ఉంటే కాంట్రాక్టు అధ్యాపకుల సంఖ్య 1270 ఉన్నారని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు కావస్తున్నా ఇంకా ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ చట్టం 1994 అనుసరించడం జరుగుతోందని, రాష్ట్రానికి ప్రత్యేకంగా తెలంగాణ యూనివర్సిటీల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చేంత వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ వినీత పాండే, డాక్టర్ రజిని, డాక్టర్ సనత్, డాక్టర్ రవి, డాక్టర్ సునీత, జ్యోతి, డాక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ వృద్ధి రేటులో వెనుకబడ్డ తెలంగాణ : హరీశ్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 8: 2025 మార్చి నెల తెలంగాణ జీఎస్టీ వృద్ధి 0శాతంకు పడిపోవడంపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. దేశవ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధి రేటు 10శాతం ఉండగా, తెలంగాణ రాష్ట్రం దేశీయ వృద్ధి రేటుతో పోలిస్తే చాలా వెనకబడి ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శాసనసభలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. "జీఎస్టీ వృద్ధి 12.3శాతంగా ఉందని శాసనసభలో ప్రకటించడం శోచనీయం" అని హరీశ్ రావు అన్నారు. అయితే, అధికారిక గణాంకాలను పరిశీలిస్తే భట్టి విక్రమార్క వాదనలు పూర్తిగా అవాస్తవమైనవిగా తేలిపోయాయని ఎక్స్ లో స్పష్టం చేశారు.

'బడ్జెట్ సమావేశాల్లో నేను ఈ విషయాన్ని ప్రస్తావించి, రాష్ట్ర జీఎస్టీ వృద్ధి రేటు 5.5శాతంకు పరిమితమవుతుందని హెచ్చరించాను. మా నలహాలు,హెచ్చరికలను ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ప్రస్తుతం అధికారికంగా తెలంగాణ వృద్ధి రేటు కేవలం 5.1శాతం మాత్రమేనని ధృవీకరించబడిందని చెప్పారు. తెలంగాణలో ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఇప్పటివరకు ఎన్నడూ నమోదు కాలేదు, కోవిడ్–19 లాక్‌డౌన్ కాలంలో తప్ప. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం, నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనం' అని ఆయన అన్నారు.

రాష్ట్ర వృద్ధి రేటు క్రమంగా తగ్గడానికి గత 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు కారణమని హరీశ్ రావు పేర్కొన్నారు. "క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అమలులో లోపాలు, రైతు భరోసా ద్వారా పంట పెట్టుబడి సహాయం అందించకపోవడం, రైతు భరోసా పథకం కింద రూ.12,000 కోట్ల నిధులు విడుదల చేయకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థ్యం తగ్గిపోయింది. అలాగే, హైడ్రా, మూసీ ప్రాజెక్టుల వంటి తప్పుడు విధానాలతో భయాందోళనలు సృష్టించి పెట్టుబడులు రాకుండా చేయడం, ఫార్మా సిటీ, మెట్రో రైలు ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల వ్యాపార వాతావరణం దెబ్బతింది'' అని ఆయన వివరించారు.

ఫలక్‌నుమాకు తప్పిన పెను ప్రమాదం పలాస వద్ద విడిపోయిన బోగీలు

శ్రీకాకుళం, ఏప్రిల్ 8: ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం తప్పింది.

శ్రీకాకుళం జిల్లా పలాస వద్ద సికింద్రాబాద్ నుంచి హౌరా వెళ్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ నుంచి బోగీలు విడిపోయాయి.

దీంతో రైలును అధికారులు పలాస వద్ద నిలిపివేశారు. విడిపోయిన బోగీలను సిబ్బంది రైలుకు అమరుస్తున్నారు. దీంతో గంట నుంచి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ప్రయాణికులు అంతా క్షేమంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. విడిపోయిన బోగీలను రైలుకు బిగిస్తున్నామని, వీలైనంత తొందర్లోనే తన గమ్యస్థానానికి బయల్దేరుతుందని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

అరకు ప్రాంతాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తాం - పవన్ కల్యాణ్

అమరావతి, ఏప్రిల్ 8: కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హోంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది. దుంబ్రిగుడ మండలం కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు గ్రామాన్ని ఆయన సందర్శించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని చెప్పారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామన్నారు. కురిడి గ్రామ అభివృద్ధికి పవన్ తన సొంత నిధుల నుంచి రూ.5 లక్షలు ప్రకటించారు.

త్రిశంకు స్వర్గంలో వాలెంటిర్లను పడేసిన జగన్

వాలంటీర్లకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం ఎలాంటి ఆధారం లేకుండా చేశారని.. మంత్రి నారా లోకేష్‌తో కేబినెట్‌లో చర్చించడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు పవన్. వాలంటీర్లకు జీతాలు కూడా ప్రభుత్వం నుంచి ఇవ్వలేదన్నారు. వాలంటీర్ల జీతాలు ఎలా ఇచ్చారో తెలీదని అన్నారు.. వాలంటీర్ నాయకులను జీతాలు ఎలా ఇచ్చారో అడిగి తెలుసుకోవాలని ప్రజలకు తెలిపారు.

సీఎం చంద్రబాబు దృష్టిలో మాత్రమే కాకుండా కేబినెట్ దృష్టిలో పెడతానన్నారు. గత ప్రభుత్వం వాలంటీర్లను త్రిశంఖ చక్రంలో పడేశారని వ్యాఖ్యలు చేశారు. వాలంటీర్లను తీసుకున్నప్పుడు సేవ చేయడానికి అని పెట్టారన్నారు. కేబినెట్‌లో వాలంటీర్లకు సంబంధించి మాట్లాడటానికి ఎలాంటి అవకాశం కనిపించడం లేదన్నారు. వాలంటీర్ల పేరుతో ఉద్యోగాలు అని చెప్పి మాయ చేశారని ఇప్పటికే 25 వేల కోట్లు దోచేశారని ఆరోపించారు.

సీఎస్ఆర్ నిధులతో.

గిరిజన ప్రాంతాలలో ఉన్న సికిల్ సెల్ ఏనిమియా వ్యాధి బాధితులకు బ్లడ్ అవసరమని.. సీఎస్ఆర్ నిధులతో అయినా ఏర్పాటు చేయాలన్నారు పవన్ . సికిల్ సెల్ ఏనిమియా వ్యాధి డ్రైవ్ చేసి గుర్తించాలని? దీనిని కేబినెట్ దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు. సీఎం చంద్రబాబుతో చర్చించి అంగన్వాడీలతో పోషక పదార్థాలు అందించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. 2018లో వచ్చినప్పుడు విన్న అన్ని సమస్యలు తన గుర్తు ఉన్నాయని.. కాబట్టి మళ్ళీ వచ్చానని తెలిపారు. సికిల్ సెల్ ఏలేమియా వ్యాధికి సంబంధించి సీఎంకు అవగాహన ఉందన్నారు.

అరకులో 2.50 లక్షల ఎకరాలలో కాఫీ సాగు

అరకు ప్రాంతంలో 2.50 లక్షల ఎకరాల భూమిలో కాఫీ పంట వేస్తున్నామన్నారు పవన్. ఇక్కడ ఉన్న భూములను అందరికి అందుబాటులోకి వచ్చేలా చేస్తున్నామన్నారు. దింసా డాన్స్ చేసే వాళ్లకు, ఉసిరి, స్ట్రాబేర్రి, లాంటి పంటలు వేసి ఉమ్మడి సాగు చేస్తే జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి నిధులు తీసుకువచ్చి డెవలప్ చేస్తామన్నారు. అటవీ శాఖ, మార్కెటింగ్ శాఖ ద్వారా పండించిన పంటలను విశాఖలో మార్కెటింగ్ చేస్తానని తెలిపారు. కురిడి గ్రామాన్ని ప్రయోగాత్మకంగా ఎంచుకుని వాణిజ్య పంటలు పండించాడానికి మార్గాలు వెతుకుతామన్నారు. నరేగా జాతీయ ఉపాధి హామీ పథకం నుండి నిధులు తీసుకువచ్చి పంచాయితీ రాజ్ శాఖ ఉపాధి కల్పిస్తామని తెలిపారు. సినిమా వాళ్లకు, టీవీ సీరియల్ వారికి అవకాశం ఉండేలా వసతులు ఏర్పాటు చేయాలన్నారు. టూరిజం శాఖ నుంచి పర్చెజ్ ప్లానింగ్‌తో వస్తామని చెప్పారు.

మీ ఇబ్బందులు పరిష్కరిస్తా

కుల ధ్రువీకరణ పత్రాలు కోసం చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని.. ఈరోజు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానన్నారు డిప్యూటీ సిఎం . వ్యాసనాలు, గంజాయి వద్దు, గంజాయి కంటే తులసి మొక్క నాటడం మంచిదని సూచించారు. కురిడి గ్రామానికి అధికారులను పంపిస్తానని.. అరకు, పాడేరుకు సంబంధించి పరిశ్రమలు ఏర్పాటు చేయలేమని తెలిపారు. టూరిజంలో గ్రామ దేవతల ఆలయాలను సాంస్కృతిక శాఖతో కలిపి అభివృద్ధి చేయడానికి చూస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతం అందాలు పెరిగేలా చూడాలి తప్ప అందం పోయేలా ఉండకూడదన్నారు. తాను గిరిజనుడిగా పుట్టలేదు కానీ ఆలోచన ఉందన్నారు. కేరళ టూరిజం మోడల్‌ను దృష్టిలో పెట్టుకుని అరకు టూరిజం కూడా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

ముద్ర యోజన పదో వార్షికోత్సవం...

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:'ప్రధాన మంత్రి ముద్ర యోజన' (పీఎంఎంవై) అమలులోకి వచ్చి పదేళ్లు కావడాన్ని (చ10జవజీతీబూటఓజఆఖీం) దేశం పండుగ చేసుకొంటున్న వేళ ఈ పథకం లబ్ధిదారులకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

కలలను సాకారం చేసుకొనే అవకాశాలను కల్పించడంలో ముద్ర పథకానికి పదేళ్లు పూర్తి అయిన సందర్భాన్ని పండుగ చేసుకోవడంతోపాటు ఆర్థిక వృద్ధి ఫలాలు సమాజంలో అన్ని వర్గాల వారికీ చేరేటట్లు చూస్తూ ఆదరణకు నోచుకోని వర్గాల వారి అభ్యున్నతికి తోడ్పడడంలోనూ, దేశవ్యాప్తంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహాన్ని అందించడంలోనూ కీలక పాత్రను పోషిస్తోందని ప్రధాని స్పష్టం చేశారు.

ఎక్స్‌లో కొన్ని సందేశాలను ప్రధాని పొందుపరుస్తూ ఇలా పేర్కొన్నారు:

"ఈ రోజు, మనం ముద్ర పథకానికి పదేళ్లు పూర్తి అయిన ఘట్టాన్ని ఓ వేడుకగా జరుపుకొంటున్న వేళ ఈ పథకం చలవతో తమ జీవనంలో గణనీయమైన మార్పులు తెచ్చుకున్న వారందరికీ నేను అభినందనలు తెలియజేయాలనుకుంటున్నాను. ఈ పది సంవత్సరాల్లో ముద్ర యోజన ఎంతో మంది కన్న కలలను నిజం చేసింది. ఇదివరకు ఉపేక్షకు గురి అయిన వారికి ఆర్థిక సహాయాన్ని అందించి వారు రాణించే అవకాశాన్ని కల్పించింది. భారతీయులకు ఏదీ అసాధ్యం కాదని ఈ పథకం చాటిచెబుతోంది."

"ముద్ర లబ్ధిదారుల్లో సగం మంది ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన సముదాయాల వారు ఉండడంతో పాటు లబ్ధిదారుల్లో 70 శాతం మందికి పైగా మహిళలే ఉండడం చాలా సంతోషం. ప్రతి ముద్రా రుణం గౌరవాన్నీ, ఆత్మ గౌరవాన్నీ, అవకాశాన్నీ ప్రసాదిస్తోంది. అన్ని వర్గాల వారినీ ఆర్థిక సేవలకు చేరువగా తీసుకురాడానికి తోడు, ఈ పథకం సామాజిక సంఘటితత్వానికీ, ఆర్థిక స్వాతంత్ర్యానికీ దన్నుగా నిలిచింది."

"రాబోయే సంవత్సరాల్లోనూ, మా ప్రభుత్వం ఒక పక్కా అనుబంధ విస్తారిత వ్యవస్థను నిర్మించడంపై దృష్టి కేంద్రీకరిస్తుంది. జీవనంలో ముందడుగు వేయాలని తపించే ప్రతి ఒక్క ఔత్సాహిక పారిశ్రామికవేత్తకూ ఈ అనుబంధ విస్తారిత వ్యవస్థ రుణాన్ని అందించి అతడికి లేదా ఆమెకు ఆత్మ విశ్వాసాన్నీ, వృద్ధిలోకి వచ్చే అవకాశాన్నీ అందిస్తుంది."

ఏపీలో బీహార్ తరహా పాలన..రెడ్ బుక్ రాజ్యాంగం: జగన్ తీవ్ర విమర్శ

-వైకాపా కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైనం
-అయినా వైకాపా వైపై ప్రజానికం
-రాష్ట్రంలో 57 ఎంపీపీ పదవులకు గాను మెజార్టీ పదవులు వైకాపా కైవసం
-రామగిరి లో మెజార్టీ ఉన్నా వాయిదా వేయించిన వైనం

అమరావతి, ఏప్రిల్ 8:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విధానం బీహార్ తరహా పాలనను తలపిస్తోందని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. ముఖ్యంగా రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ వైసిపి నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తూ వ్యవహరించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా తాను రెడ్ బుక్ ఓపెన్ చేస్తే ఎంతోమందికి ఉచ్చు పడుతుందని బెదిరించడం శోచనీయం అన్నారు. ఇటీవల హత్యకు గురైన పాపిరెడ్డిపల్లి కి చెందిన లింగమయ్య కుటుంబ సభ్యులను నేడు జగన్ పరామర్శించారు.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.. వారికి అన్ని విధాల అండగా ఉంటీ?మని భరోసా ఇచ్చారు జగన్

ఈ సందర్భంగా పాపిరెడ్డిపల్లిలో జగన్ మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ముఖ్య నాయకులను వివిధ కేసుల పేరుతో అరెస్టు చేసి, జైలుకు పంపడం జరిగిందన్నారు. కొంతమంది పైన వరుస కేసులు పడుతూ బెయిల్ కూడా రాకుండా చేయడం జరుగుతోందన్నారు. ఇదంతా కూడా బీహార్ తరహా పాలనను తలపించడం కాక మరొకటి కాదని జగన్మోహన్ రెడ్డి అన్నారు. కాగా ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ పదవులు, ఉప సర్పంచ్ పదవుల విషయంలో 57 పదవుల గాను ఏడు పదవులను ఎన్నికల నిర్వహించకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. 50 పదవులకు ఎన్నికలు జరగగా 39 స్థానాలలో వైకాపా అభ్యర్థులు విజయం సాధించడం జరిగిందన్నారు. దీన్ని బట్టి చూస్తే రాష్ట్ర ప్రజలు వైకాపాకు ఏ స్థాయిలో మద్దతు తెలుపుతున్నారు తెలుసుకోవచ్చన్నారు.

ఇక రామగిరి మండల విషయానికి వస్తే పదిమంది ఎంపీటీసీ సభ్యులకు గాను 9 మంది వైకాపా సభ్యులు ఉండగా కేవలం ఒక సభ్యుడు మాత్రమే టిడిపికి ఉన్న విషయం తెలిసిందే. కానీ ఎన్నికలు నిర్వహించకుండా ఎంపీటీసీ సభ్యులను పోలీసులు తీసుకెళ్లి పెనుకొండ పోలీస్ స్టేషన్లో ఉంచి, ఎక్కడ ఎంఆర్ఓ కు బైండోవర్ చేయడం దేనికని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా ఎంపీటీసీ సభ్యులను బలవంతంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆమె తనయుడు పరిటాల శ్రీరామ్ లతో ఎస్ఐ సుధాకర్ యాదవ్ వాట్సాప్ కాల్ ద్వారా మాట్లాడించడం జరిగిందన్నారు. ఇదే సందర్భంలో ఎంపీటీసీ సభ్యుల కుటుంబ సభ్యులతో సైతం మాట్లాడించారు. కేవలం ఎంపీటీసీ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి టిడిపి వైపు తిప్పుకోవడానికి అలా చేశారని జగన్ ఆరోపించారు. అనంతరం పోలీసుల సమక్షంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కోర్టు,అధికారులు ఆదేశించినప్పటికీ అందుకు విరుద్ధంగా ఎన్నికకు ఆలస్యంగా తీసుకెళ్లి కోరం లేదని ఎన్నిక వాయిదా వేసిన విషయం తెలిసిందే అన్నారు

ఇదిలా ఉండగా ఉగాది పండుగ సందర్భంగా జరిగిన ఘర్షణ లో టిడిపికి చెందిన నాయకుల చేతిలో దాడికి గురై తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన లింగమయ్య అంత్యక్రియలకు కూడా కార్యకర్తలను ప్రజలను రానివ్వకుండా కేవలం పోలీసులు సమక్షంలోని అంత్యక్రియలు నిర్వహించారు. మృతి చెందిన లింగమయ్య కుటుంబ సభ్యుల తో అదే రోజు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్లో మాట్లాడుతూ ధైర్యం చెప్పారు . నేడు స్వయంగా ఆ గ్రామానికి వెళ్లి లింగమయ్య కుటుంబ సభ్యులను జగన్ స్వయంగా పరామర్శించారు.

రామగిరిలో జగన్ కు ఘన స్వాగతం

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం సరిగ్గా 11 గంటలకు సికేపల్లి మండలం కుంటిమద్ది గ్రామ వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్దకు చేరుకున్నారు. తాడేపల్లి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాపడం జరిగింది. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్ జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికారు. సీఎం జగన్? సీఎం జగన్, జై జగన్ జై జగన్, వైయస్సార్ అమర్ రహే వైయస్సార్ అమరహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సుమారు 15 నిమిషాలకు పైగా అక్కడే హెలిపాడ్ వద్ద ఉండిపోయారు.

అనంతరం అక్కడినుంచి ప్రత్యేక వాహనంలో (ఏసి బస్సులో) పాపిరెడ్డి పల్లెకు బయలుదేరారు. వైయస్ జగన్ వెంట రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఉమ్మడి జిల్లాల వైకాపా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, కేవీ ఉషశ్రీ చరణ్, మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు ఉన్నారు.

మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి రామగిరి పర్యటన సందర్భంగా మంగళవారం ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హల్చల్ చేశారు. ఇటీవలనే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హైదరాబాదులో చార్టెడ్ ఫ్లైట్ నడిపి ఉమ్మడి రాష్ట్రంలోని తెలుగువారి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్న విషయం తెలిసిందే. తాజాగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రామగిరి పర్యటన సందర్భంగా హెలిపాడు వద్ద వైసిపి కార్యకర్తలతో సెల్ఫీలు తీసుకుంటూ హల్చల్ చేశారు. ముఖ్యంగా అక్కడికి వచ్చిన కార్యకర్తలలో ఎక్కువ శాతం మంది కేతిరెడ్డి తో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారని చెప్పవచ్చు

ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీని 3 గంటల్లో 90 శాతం ఛార్జ్ చేయగల దేశీయ వైర్‌లెస్ ఛార్జర్

-సీడాక్, వీఎన్ఐటీ నాగపూర్ అభివృద్ధి చేసిన సాంకేతికత బదిలీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:నేషనల్ మిషన్ ఆన్ పవర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ (ఎన్ఎంపీఈటీ) కింద అభివృద్ధి చేసిన సాంకేతికతల వ్యాపారానికి టీ వోటీ/ఎంఓఏ/ఎంవోయూపై సంతకం చేసినట్లు ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ (మెయిటీ) కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణన్ ప్రకటించారు. న్యూఢిల్లీలోని ఎలక్ట్రానిక్స్ భవన్లో ఈ కార్యక్రమం జరిగింది. పవర్ ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశీయ సాంకేతికతను ఉపయోగించాల్సిన అవసరాన్ని మైటీ కార్యదర్శి ఈ సమావేశంలో వివరించారు.

ఎన్ఏఎంపీఈటీ ఆధ్వర్యంలో మెయిటీ తోడ్పాటుతో అభివృద్ధి చేసిన సాంకేతికతలను ఈ సమావేశంలో ప్రముఖంగా ప్రదర్శించారు. ఈ సాంకేతికతలు వాణిజ్యపరమైన అవసరాల కోసం అభివృద్ధి చేశారు. వాటిని అమలు చేసి, పరీక్షించి, ధ్రువీకరించారు. సాంకేతిక బదిలీ (టీవోటీ), అవగాహనా ఒప్పందం (ఎంవోయూ), ఒప్పంద పత్రం (ఎంవోఏ)లపై కార్యదర్శి సమక్షంలో సంతకం చేశారు. వాటి వివరాలు:

ఎలక్ట్రిక్ వాహనాల కోసం వైర్‌లెస్ ఛార్జర్

దేశీయంగా సీ-డాక్ (టీ), నాగపూర్ వీఎన్ఐటీ తయారు చేసిన 1.5 కి.వా. వైర్‌లెస్ ఛార్జర్ టెక్నాలజీని గ్లోబల్ బిజినెస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు బదిలీ చేయడం: ఈ ఛార్జర్‌కు 230 వోల్టుల, 50 హెర్ట్స్ ఏసీ సింగిల్ ఫేజ్ సరఫరాపై పనిచేసే సామర్థ్యం ఉంది. అంతేకాకుండా, 48 వోల్టుల వద్ద 4.8 కి.వా. ఆన్‌బోర్డు బ్యాటరీ ప్యాక్‌ను 30 ఆంపియర్ల విద్యుత్‌తో 3 గంటల్లో ఛార్జి చేస్తుంది. 7.5 నుంచి 12.5 సెం.మీ.ల కాయిల్ సెపరేషన్‌తో 89.4 శాతం గరిష్ఠ సామర్థ్యాన్ని చేరుకుంటుంది. ఈ ఛార్జర్లలో 88 కి.హెర్ట్స్ వద్ద పనిచేసే సిలికాన్ కార్బైడ్ ఆధారిత ఎంఓఎస్ ట్రాన్సిస్టర్లు ఉంటాయి. అలాగే షార్ట్ సర్క్యూట్, ఓపెన్ సర్క్యూట్ నుంచి రక్షణ అందించే సౌలభ్యాన్ని కలిగి ఉంటాయి.

రైలింజన్ల కోసం స్వదేశీ పరిజ్ఞానంతో ప్రొపల్షన్ వ్యవస్థలను అభివృద్ధి చేసేందుకు ఒప్పంద పత్రం

భారతీయ రైల్వేల్లో ప్రొపల్షన్ వ్యవస్థలను స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేయడానికి సీ-డాక్, చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్ (సీఎల్‌డబ్ల్యూ)కు పారిశ్రామిక ప్రతినిధుల మధ్య అవగాహన కుదిరింది. ఒప్పంద పత్రంపై ఈ సంస్థలు సంతకాలు చేశాయి. 2030 నాటికి భారతీయ రైల్వేల్లో పూర్తి విద్యుద్గీకరణ చేయాలన్న లక్ష్యంతో 3-ఫేజ్ ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లకు దేశీయంగా ప్రొపల్షన్ వ్యవస్థను అభివృద్ధి చేసే ప్రయత్నాలను ఈ ఒప్పందం తెలియజేస్తుంది. ప్రతిపాదిత ప్రొపల్షన్ వ్యవస్థ అధిక శక్తి కలిగిన రెండు 2.5 ఎంవీఏ ట్రాక్షన్ కన్వర్టర్లు, మూడు 130 కేవీఏ ఆగ్జిలరీ కన్వర్టర్లు, ఒక అధునాతన రైలు నియంత్రణ, నిర్వహణ వ్యవస్థ (టీసీఎంఎస్)లను ఏకీకృతం చేస్తుంది. ఇది ఆధునిక రైలింజన్ల పనితీరు, విశ్వసనీయత, కార్యకలాపాల్లో సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. దౌలత్ రామ్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (భోపాల్), జేఎంవీ ఎల్పీఎస్ లిమిటెడ్ (నోయిడా), ఎలక్ట్రో-వేవ్స్ ఎలక్ట్రానిక్స్ (హెచ్‌పీ) సంస్థలు ఒప్పంద పత్రంపై సంతకం చేశాయి. పరిశ్రమలు- విద్యాసంస్థలు-ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యాన్ని ఇది తెలియజేస్తుంది. పరీక్షించడం, ఉత్పత్తి ఇంజనీరింగ్, నమూనా అభివృద్ధి, భారతీయ రైల్వేల క్షేత్రస్థాయి ధ్రువీకరణ, పరిశ్రమల నిర్మాణాత్మక స్వీకరణ, వాణిజ్య విస్తరణలో ఈ సహకారంలో భాగస్వాములుగా కీలకపాత్ర పోషిస్తారు.

ఎల్‌వీడీసీ వ్యవస్థల కోసం కే-డిస్క్ తయారీకీ ఎంవోయూ

హరిత, సుస్థిరమైన గ్రిడ్ పరిష్కారాలను అమలు చేసేందుకు సీ-డాక్, కేరళ డెవలప్మెంట్ అండ్ ఇన్నోవేషన్ స్ట్రాటజిక్ కౌన్సిల్ (కే-డిస్క్) మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఇంధన వనరుల సంరక్షణ, హరిత విద్యుత్ ఏకీకరణ, తక్కువ ఖర్చులో విద్యుత్ పంపిణీలో మార్పులకు నాంది పలికే సాంకేతికతగా ఎన్ఏఎంపీఈటీ కార్యక్రమం ద్వారా సీడాక్ అభివృద్ధి చేసిన 48 వి- లో ఓల్టేజీ డైరెక్ట్ కరెంట్ (ఎల్‌వీడీసీ) వ్యవస్థ నిలుస్తుంది. ఈ వ్యవస్థ సామర్థ్యాన్ని గుర్తించిన కేరళ డెవలప్మెంట్ అండ్ ఇన్నోవేషన్ స్ట్రాటజిక్ కౌన్సిల్ (కే-డిస్క్) తన ప్రధాన కార్యాలయంలో అమలు చేసింది. దీంతో 20-30 శాతం మేర విద్యుత్ ఆదా అవడమే కాకుండా 2050 నాటికి కార్బన్ తటస్థీకరణ సాధించాలన్న కేరళ లక్ష్యానికి, 2070 నాటికి సున్నా కర్బన ఉద్గారాలు సాధించాలన్న భారత్ లక్ష్యానికి ఈ కార్యక్రమం సహకరిస్తుంది.

న్యూఢిల్లీలోని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఆ శాఖ కార్యదర్శి సమక్షంలో పైన పేర్కొన్న టీవోటీ/ఎంవోయూ/ఎంవోఏలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ మంత్రిత్వ శాఖ, నూతన, పునరుత్పాదక మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ), నీతి ఆయోగ్, రైల్వే మంత్రిత్వశాఖకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు ఈవీ ఛార్జర్లు, స్మార్ట్ మీటరింగ్, రైల్ ప్రొపల్షన్, పునరుత్పాదక ఇంధనం తదితర రంగాల పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్ఏఎంపీఈటీ గురించి:

ఇది పవర్ ఎలక్ట్రానిక్స్ (పీఈ) రంగంలో పరిశోధన, అభివృద్ధి, అమలు, ప్రదర్శన, టెక్నాలజీలకు సంబంధించిన వ్యాపారాలను ప్రత్యేకంగా చేపట్టేందుకు మొయిటీ అమలు చేస్తున్న కార్యక్రమమే ఎన్ఏఎంపీఈటీ. ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థలు, పరిశోధన-అభివృద్ధి సంస్థలు, పరిశ్రమలకు నోడల్ కేంద్రంగా వ్యవహరించిన తిరువనంతపురంలోని సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ (సీ-డాక్) అమలు చేస్తోంది. మారుమూల గ్రామాలకు విద్యుత్ అందించే మైక్రో గ్రిడ్‌లు, సామూహిక భవనాలకు హరిత విద్యుత్, విద్యుత్ వాహనాల వ్యవస్థను బలోపేతం చేయడం, పంపిణీ వ్యవస్థలో స్మార్ట్ పవర్ క్వాలిటీ సెంటర్, ఆహార శుద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, పరిశ్రమల కోసం హై ఓల్టేజి పవర్ ఎలక్ట్రానిక్స్, టెక్నాలజీ మార్కెటింగ్, సాంకేతికతలను అందించే వేదికల ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం తదితరమైన అంశాలపై ఈ కార్యక్రమం ప్రధాన దృష్టి సారిస్తుంది.

కేసు కొట్టివేతకు హై కోర్టు నో - విచారణకు సహకరించాలని క్రిశాంక్ కు ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 8: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారానికి సంబంధించి నకిలీ వీడియోలను పోస్టు చేశారన్న కేసులో పోలీసులకు సహకరించాలని బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్‌ను హైకోర్టు ఆదేశించింది. 400 ఎకరాల భూముల విషయంలో నకిలీ ఏఐ వీడియోలు, చిత్రాలను పోస్టు చేశారంటూ ఆయనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు హాజరు కావాలని ఆయనకు నోటీసులు కూడా జారీ చేశారు.ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ మన్నె క్రిశాంక్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై నేడు విచారణ జరిపిన న్యాయస్థానం పోలీసుల విచారణకు సహకరించాలని ఆయనను ఆదేశించింది. అలాగే కొంతం దిలీప్‌నకు నోటీసులు జారీ చేయాలని పోలీసుల ను ఆదేశించిన హైకోర్టు, తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.ఒకే ఘటనపై నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది రమణారావు కోర్టుకు తెలియజేశారు. రాజకీయ దురుద్దేశంతో కేసులు పెట్టారని ఆయన కోర్టుకు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల ఘటనపై ఏఐ వీడియోలు, పోస్టులు చేసి వైరల్ చేశారని, ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి- బండి సంజయ్

-రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండలంలో చేసిన అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి

అమరావతి, ఏప్రిల్ 8:రాజకీయాలకు అతీతంగా కొడిమ్యాల మండలంతో సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తరువాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

మంగళవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు రూ.65 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. దీంతో పాటు కొడిమ్యాల మండల కేంద్రంలో రూ.3 కోట్ల 50 లక్షల కేంద్ర నిధులతో నిర్మిస్తున్న వివిధ రోడ్ల, అభివృద్ధి పనులను పరిశీలించారు.

వీటిలో 23 లక్షల 50 వేల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులు కాగా, మిగిలినవన్నీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులే అన్నారు. రూ.2 కోట్ల 59 లక్షలతో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్లు, ఎంపీ లాడ్స్ నిధులతో కిచెన్ షెడ్, కమ్యూనిటీ హాల్స్, పీఏసీఎస్ భవనాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మెడికల్ సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభతో పాటు పలువురు పాల్గొన్నారు.

తెలంగాణకు డీఫ్యాక్టో సీఎం మీనాక్షి నటరాజన్.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్, ఏప్రిల్ 8: కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ డీఫ్యాక్టో సీఎంలా వ్యవహరించడం శోచనీయమని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆమె ఏకంగా సచివాలయానికి వచ్చి మంత్రులతో కలిసి హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీ భూముల వ్యవహారాన్ని సమీక్షించడాన్ని బట్టి రేవంత్ రెడ్డి ఇక డమ్మీ సీఎం అనేది స్పష్టమైపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనా పగ్గాలను రాహుల్ గాంధీ తన చేతిలోకి తీసుకున్నట్లుగా అర్థమవుతోందన్నారు. కాంగ్రెస్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న కొత్తలో మీనాక్షి నటరాజన్ ప్రభుత్వ వ్యవహారాల్లో తాను జోక్యం చేసుకోనని చెప్ప

నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి - కెటిఆర్

-ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు
-1200 ఎకరాల్లో వేదిక ఏర్పాటు
-మూడు వేల బస్సులు ఇవ్వడానికి ఆర్టీసీ అంగీకారం
-ఇదో పేద సభ
--పెట్రోల్ ధరల పెంపుపై మండిపాటు
-బీజేపీ చెప్పిన అచ్చే దిన్ తీసుకురావడం ఇదేనా..?
-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 8: ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని మేము అనొచ్చు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఏఐ వీడియోల పేరుతో తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు.

మరో భూకుంభకోణం రట్టు చేస్తా

రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలి అని కేటీఆర్ అన్నారు.

ఎవి జలదోపిడి - రేవంత్ మౌనం.

గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఏడాది పాటు రజతోత్సవ వేడుకలు

తెలుగునాట విజయవంతంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు తంగా 25 ఏండ్లు బీఆర్ఎస్, టీడీపీ మాత్రమే కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా, ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుందన్నారు. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు సభ ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశామని, ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించిందన్నారు. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు.

తమ పార్టీ చరిత్రలో ఇదో పెద్ద సభ అవుతుందని కేటీఆర్ అన్నారు. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తామన్నారు. సభ్యత్వ నమోదు మూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుందన్నారు. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటామన్నారు. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయన్నారు. ప్రతినెలా ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం గతంలో తమ పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందన్నారు. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

పెట్రోల్ ధరల పెంపుపై మండిపడ్డ కేటీఆర్

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరల పెంపుపైన కేటీఆర్ మండిపడ్డారు. అమెరికా అడ్డగోలుగా పెంచిన సూతన టారిఫ్ వలన తెలంగాణకు భారీ నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. నిన్న పెంచిన ధరలు అసాధారణం అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు తగ్గుతున్నా.. కేంద్ర ప్రభుత్వం మాత్రమే గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచిందన్నారు. మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు.. ధరలు తగ్గాల్సింది పోయి పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ ధరల పెంపు వల్ల నిత్యావసర సరుకుల ధరలు రవాణా చార్జీలు భారీగా పెరుగుతాయని చెప్పారు.— సామాన్యుడి జీవితం అతలాకుతలమవుతుందని, బీజేపీ చెప్పిన అచ్చే దిన్ తీసుకురావడం ఇదేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

ట్రంప్ దెబ్బకు తెలంగాణ కుదేలు..

ట్రంప్ తీసుకువచ్చిన నూతన టారిఫ్ విధానంపైన కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా మాట్లాడలేదని కేటీఆర్ అన్నారు. పార్లమెంట్లో చర్చ పెట్టమని డిమాండ్ చేసినా పెట్టడం లేదన్నారు. అమెరికా పన్ను వల్ల తెలంగాణకు పెద్ద దెబ్బ తగలబోతుందని చెప్పారు. తెలంగాణ నుంచి అధికంగా ఎగుమతులు అయ్యే ఫార్మా, ఐటీ ఎగుమతులపైన అమెరికా విధించిన పన్నుల వల్ల తెలంగాణకు తీవ్రంగా నష్టం చేకూర్చబోతున్నాయన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కీలకంగా ఉన్న ఈ రెండు రంగాలకు దెబ్బ తగిలితే తెలంగాణ ఆర్థిక ప్రగతి దెబ్బతింటుందని కేటీఆర్ పేర్కొన్నారు.

ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన విధానాల వలన జీఎస్టీ పెరుగుదల జీరో శాతంగా ఉందని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు పరిపాలన చేయడం రావడం లేదన్నారు. అందుకే మీనాక్షి నటరాజన్ ఇక్కడికి వచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లిక్కర్ మీద వచ్చే ఆదాయం తప్ప మిగిలిన అన్ని రంగాలలో ఆదాయం పెంచడంలో విఫలమైంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల లోపాలే ప్రధాన కారణం. రాష్ట్రంలో ఉన్నది నెగిటివ్ పాలసీలు.. నెగిటివ్ పాలిటిక్స్. ఒకటి రెండు రోజుల్లో 400 ఎకరాల్లో ఎవరెవరు ఉన్నారో క్లియర్‌గా చెప్తాను అని కేటీఆర్ తెలిపారు.

ఊపిరి పీల్చుకున్న మదుపర్లు.. భారీ లాభాలతో ట్రేడింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్ దెబ్బతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు మంగళవారం పుంజుకున్నాయి. ఒక వైపు స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోవడం.. మరో వైపు అమెరికా ప్రజల్లో ఆందోళన వ్యక్తం కావడంతో టారిఫ్ విషయంలో ప్రపంచ దేశాలతో అమెరికా చర్చలకు సిద్ధమన్న సంకేతాలు ఇచ్చింది. దీంతో ఆసియాతో పాటు మన మార్కెట్లూ కోలుకుంటుంది. ఈ సారి ఆర్బీఐ నుంచి మరో 25 బేసిస్ పాయింట్ల వడ్డీ రేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు కూడా కలిసొచ్చాయి. సుంకాల విషయంలో ప్రపంచ దేశాలతో అమెరికా చర్చలకు సిద్ధమన్న సంకేతాలతో ఆసియాతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఓ దశలో 1600 పాయింట్లకు పైగా రాణించగా.. నిఫ్టీ కూడా 22,600 ఎగువకు చేరింది. ఆఖర్లో అమ్మకాల కారణంగా లాభాలు కాస్త తగ్గుముఖం పట్టాయి.

ఉదయం సెన్సెక్స్ 74,013.73 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,137.90) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 74,859.39 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1089.18 పాయింట్ల లాభంతో 74,227.08 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 374.25 పాయింట్ల లాభంతో 22,535.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.86.27 గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్ గ్రిడ్ మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టైటాన్, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్క్యాప్ 100, బీఎస్ఈ స్మాల్క్యాప్ 100 ఇండెక్సులు కూడా 2 శాతం మేర లాభాల్లో ముగిశాయి.

జపాన్ నిక్కీ ఇండెక్స్ దాదాపు 6% పెరిగింది. అలాగే హాంకాంగ్ ఇండెక్స్ కూడా 2% పెరిగింది. వీటితో పాటూ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) అంతర్జాతీయ ఎక్స్ఛేంజ్లో ట్రేడవుతున్న నిఫ్టీ కూడా 1.5% పెరిగింది. అలాగే నిఫ్టీ 50, సెన్సెక్స్ చార్టులు ఓవర్సోల్డ్ ఆర్ఎస్ఐ స్థాయిలను చూపుతున్నాయి. ఇది షార్ట్-కవరింగ్ , కొత్త కొనుగోళ్లకు దారితీస్తుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక, ఆసియా-పసిఫిక్ మార్కెట్లు కూడా మంగళవారం కోలుకున్నాయి. జపాన్ నిక్కీ 5.68 శాతానికి పైగా లాభాల్లో ట్రేడవుతుండగా.. హాంగ్కాంగ్, షాంఘై మార్కెట్లు ఒకటిన్నర శాతం లాభాల్లో ఉన్నాయి. అటు అమెరికా మార్కెట్లు సోమవారం మిశ్రమంగా ముగిశాయి. డోజోన్స్ 0.91శాతం, ఎస్అండ్ నూచీ 0.23శాతం కుంగాయి.

బ్రిటన్, ఆస్ట్రియా దేశాల అధికారిక పర్యటన నిమిత్తం నేడు కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ పయనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఈ నెల 8 నుంచి 13 వరకూ బ్రిటన్, ఆస్ట్రియా దేశాల అధికారిక పర్యటన నిమిత్తం ఈరోజు బయలుదేరి వెళ్ళారు. రెండు దేశాల్లో ఏర్పాటైన మంత్రులస్థాయి ద్వైపాక్షిక సమావేశాల్లో మంత్రి పాల్గొంటారు.

పర్యటన సందర్భంగా రెండు దేశాల్లో ద్వైపాక్షిక సమావేశాలు, వేర్వేరుగా సంప్రదింపులు, పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలతో సమావేశాలు సహా ఇండియా-యూకే ఎకనామిక్ అండ్ ఫైనాన్షియల్ డైలాగ్ (13 ఈఎఫ్డీ)లో భాగంగా 13వ మంత్రుల స్థాయి సమావేశాల్లో శ్రీమతి నిర్మల పాల్గొంటారు.

భారత్-యూకే ఆర్థిక సమావేశాల (13వ ఈఎఫ్డీ) 13వ సంచిక ఏప్రిల్ 9న లండన్ లో ఏర్పాటవుతోంది. కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి, బ్రిటన్ ఆర్థిక మంత్రి ఈ సమావేశానికి సంయుక్త అధ్యక్షత వహిస్తారు.

ఆర్థిక సహకారానికి సంబంధించి మంత్రులు, అధికారులు, కార్యకర్తల స్థాయిలోనే కాక, ఆయా నియంత్రణ సంస్థల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు జరిగేందుకు 13 ఈఎఫ్డీ కీలక ద్వైపాక్షిక వేదికగా పనిచేస్తుంది. పెట్టుబడి అవకాశాలు, ఆర్థికరంగ సేవలు, ఆర్థిక నియమ నిబంధనలు, యూపీఐ సంబంధాలు, పన్నుల వ్యవహారాలు, అక్రమ లావాదేవీలు సహా అనేక అంశాలను ఇరుపక్షాలు చర్చిస్తాయి.

13వ ఈఎఫ్డీ కి సంబంధించి, ఐఎఫ్ఎస్ సీ గిఫ్ట్ సిటీ, పెట్టుబడులు, బీమా, పెన్షన్ రంగాలు, ఫిన్ టెక్, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, వాతావరణ మార్పులకు సంబంధించి స్థిరమైన నిధుల సేకరణ భారత్ ప్రాధాన్యాలుగా ఉన్నాయి.

సమావేశాల సందర్భంగా ఇరువురు మంత్రులూ భవిష్య సహకారానికి సంబంధించి అనేక నివేదికలను, కొత్త పథకాలను ప్రకటించగలరని భావిస్తున్నారు.

భారత్-యూకే 13వ ఈఎఫ్డీ సమావేశాల నేపథ్యంలో శ్రీమతి సీతారామన్ ఉన్నతాధికారులతో ద్వైపాక్షిక సమావేశాలు, పెట్టుబడిదారుల రౌండ్‌టేబుల్, కీలక ఆర్థిక సంస్థలు, కంపెనీల అధిపతులతో సమావేశాల్లో పాల్గొంటారు.

బ్రిటన్ పర్యటనలో భాగంగా పలు అంతర్జాతీయ సంస్థల ముఖ్య కార్యనిర్వాహక అధికారుల పాల్గొనే భారత్-యూకే పెట్టుబడిదారుల రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీమతి నిర్మల కీలకోపన్యాసం చేస్తారు. పెన్షన్ ఫండ్లు, బీమా కంపెనీలు, బ్యాంకులు, ఆర్థిక సేవా సంస్థలు వంటి బ్రిటన్ ఆర్థిక రంగ ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు.

బ్రిటన్ ఆర్థిక, వాణిజ్య మంత్రి జొనాథన్ రెనాల్డ్స్ తో కలిసి కేంద్రమంత్రి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తారు. లండన్ నగర భాగస్వామ్యం గల ఈ కార్యక్రమంలో ప్రముఖ పెన్షన్ ఫండ్ల సీఈఓలు, ఉన్నతాధికారులు, ఆస్తుల నిర్వహణ సంస్థల మేనేజర్లు పాల్గొంటారు.

ఇక ఆస్ట్రియా పర్యటనలో భాగంగా ఆ దేశ ఆర్థిక మంత్రి మార్కస్ మార్క్లెట్నర్, ఫెడరల్ ఛాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్ సహా స్థానిక ప్రభుత్వ నేతలతో జరిగే ద్వైపాక్షిక సమావేశాల్లో శ్రీమతి సీతారామన్ పాల్గొంటారు.

ఆస్ట్రియా సీఈఓలతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆ దేశ ఆర్థికరంగ, ఇంధన, పర్యాటక మంత్రి వుల్ఫ్ గ్యాంగ్ హ్యాట్ మాన్స్ డోర్ఫర్ తో సహ అధ్యక్షత వహించి, ఇరు దేశాల మధ్య పెట్టుబడి సహకారం పెంపొందించేందుకు గల అవకాశాలను గురించి వారికి శ్రీమతి సీతారామన్ అవగాహన కల్పిస్తారు

'వేవ్స్ సమ్మిట్-2025' నేపథ్యంలో నిర్వహించిన 'ట్రూత్‌టెల్ హ్యాకథాన్' పోటీలో అగ్రస్థానం సాధించిన 5 విజేత జట్ల ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్-2025 (వేవ్స్) నేపథ్యంలో 'క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్' కింద నిర్వహించిన 'ట్రూత్‌టెల్ హ్యాకథాన్' పోటీలో అగ్రస్థానం సాధించిన 5 విజేత జట్లను ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ-ఐసియా), సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ (ఎంఐబి) ఈ రోజు సంయుక్తంగా ప్రకటించాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న తప్పుడు సమాచారం, మోసపూరిత మాధ్యమ అంశాలను సాంకేతిక పరిజ్ఞానంతో పసిగట్టే ఆవిష్కరణల రూపకల్పన లక్ష్యంగా ఈ పోటీ నిర్వహించారు. ఇందులో విజేతలను న్యూఢిల్లీలోని 'ఇండియా హాబిటాట్ సెంటర్'లో నిర్వహించిన ప్రదర్శన కార్యక్రమంలో సత్కరించారు. అలాగే మొత్తం పోటీదారుల నుంచి ఎంపిక చేసిన 25 మంది ఆవిష్కర్తలు పరిశ్రమ నిపుణుల బృందం సమక్షాన తమ నమూనాల పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

ఈ పోటీలో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుంచి 5,600 దరఖాస్తులు రాగా, విజేతలుగా నిలిచి రూ.10 లక్షల వంతున బహుమతి అందుకున్న ఐదు ఆవిష్కర్త జట్లు రూపొందించిన పరిష్కారాలు కిందివిధంగా ఉన్నాయి:

టీమ్ యూనిక్రాన్-ఢిల్లీ 'అన్వేష' పేరిట వచనం, చిత్రాలు, వీడియోల లోని తప్పుడు సమాచారాన్ని గుర్తించగల ఉపకరణాన్ని రూపొందించింది.

టీమ్ అల్‌కెమిస్ట్-డెహ్రాడూన్ 'వెరిస్ట్రీమ్' ప్రక్రియను రూపొందించింది. ప్రతి ఫ్రేములోనూ వాస్తవానికి పెద్దపీట వేసే ఒక సంపూర్ణ పరిష్కారాన్ని ఈ జట్టు సిద్ధం చేసింది. ఇది లాంగ్‌చెయిన్ ఆధారిత 'ఎన్ఎల్పి' డైనమిక్ నాలెడ్జ్ గ్రాఫ్‌లు, జిఐఎస్ దృక్కోణాలు, వివరణాత్మక ఏఐ వినియోగం ద్వారా ప్రత్యక్ష ప్రసారాలలో దొర్లే తప్పుడు సమాచారాన్ని గుర్తించి, సరిదిద్దగలదు.

టీమ్ హూషింగ్ లయర్స్-బెంగళూరు 'నెక్సస్ ఆఫ్ ట్రూత్' పేరిట ఏఐ ఆధారిత ఉపకరణాన్ని రూపొందించింది. డీప్‌ఫేక్‌ల గుర్తింపుతోపాటు బహుభాషా మద్దతు, ప్రత్యక్ష ప్రసార హెచ్చరికలతో వార్తా కథనాలను ప్రత్యక్షంగా తనిఖీ చేస్తూ, తప్పుడు సారాంశంపై సత్వర అప్రమత్తత సామర్థ్యం దీనికుంది.

టీమ్ బగ్ స్మాషర్స్-ఢిల్లీ తప్పుడు సమాచారాన్ని పసిగట్టే ఏఐ ఆధారిత 'లైవ్ ట్రూత్' ఉపకరణం రూపొందించింది. ఇది స్థానిక 'లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం), నిజనిర్ధారణ 'ఎపిఐ'లను జోడించి ప్రత్యక్ష ప్రసారాల్లో సమాచార విశ్వసనీయతపై తక్షణ అంచనాలను రూపొందిస్తుంది. అలాగే, జీపీఎస్ ఆధారిత సందేశాల (ఎస్ఎంఎస్) తనిఖీ ద్వారా సామాజిక ఆధారిత ధ్రువీకరణ చేస్తుంది.

టీమ్ వోర్టెక్స్ స్క్వాడ్-బెంగళూరు తప్పుడు సమాచారాన్ని తక్షణం పసిగట్టే, నిజ నిర్ధారణ చేయగల ఏఐ ఆధారిత ఉపకరణాన్ని రూపొందించింది. ఇది ప్రత్యక్ష కార్యక్రమాల సమయంలో తప్పుడు సమాచారాన్ని గుర్తించి, హెచ్చరించడంతోపాటు తక్షణ కచ్చితత్వం, పారదర్శకతకు వీలు కల్పిస్తుంది.

మాధ్యమాంశాల సమగ్రత మెరుగుదల, ప్రత్యక్ష ప్రసారాల వేళ తప్పుడు సమాచార నిరోధం లక్ష్యంగా ఈ బృందాలలో ప్రతి ఒక్కటీ తాము రూపొందించిన వినూత్న విధానాలను ప్రదర్శించాయి. ఏఐ తనిఖీ ఉపకరణాల నుంచి మోసపూరిత మాధ్యమ అంశాలను పసిగట్టే వ్యవస్థల దాకా రూపుదిద్దుకున్న ఈ ఆవిష్కరణలు ముంబయిలో మే 1-4 తేదీల మధ్య నిర్వహించే 'వేవ్స్ సమ్మిట్-2025'లో ప్రదర్శితమవుతాయి.

'వేవ్స్-2025'లో భాగంగా మాధ్యమాలు, సాంకేతికత నేపథ్యంగా బాధ్యతాయుత ఆవిష్కరణలను ప్రోత్సహించడం కోసం ఈ హ్యాకథాన్ను నిర్వహించారు.

ఎలక్ట్రానిక్స్-ఐటీ మంత్రిత్వ శాఖ (మీటీ) అదనపు కార్యదర్శి, 'ఇండియాఏఐ మిషన్' సీఈఓ శ్రీ అభిషేక్ సింగ్, సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సంజీవ్ శంకర్ వంటి గౌరవనీయ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక ట్రూత్‌టెల్ హ్యాకథాన్ తుది పోటీల విశిష్ట న్యాయనిర్ణేతల బృందంలో 'మీటీ' అంకుర కూడలి (ఎంఎస్‌హెచ్) పూర్వ సీఈవో శ్రీ జీత్ విజయ్‌వర్గియా, మైక్రోసాఫ్ట్ ఇండియా సంస్థలో ఏఐ టెక్ స్ట్రేటజిస్ట్ డైరెక్టర్ శ్రీ విక్రమ్ మల్హోత్రా, 'ఎబిజి' వెంచర్ పార్ట్‌నర్స్ నిర్వాహకభాగస్వామి శ్రీ అలోక్ గుర్జా, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి)లో సీనియర్ పరిశోధకుడు-గౌరవ ఆచార్యుడు డాక్టర్ అవిక్ సర్కార్, 'స్టేజ్' సంస్థ సహ-వ్యవస్థాపకుడు, సీటీవో శ్రీ శశాంక్ వైష్ణవ్ వంటి ఉద్దండులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో 'ఐసియా' చైర్మన్ శ్రీ పంకజ్ మొహింద్రూ మాట్లాడుతూ- "వదంతికిగల శక్తి ఎలాంటిదో మన దేశానికి అనాదిగా అనుభవమే. అయితే, ప్రస్తుత డిజిటల్ శకంలో గ్రామీణ జానపద గాథల నుంచి తప్పుదోవ పట్టించే నమ్మకాల దాకా తప్పుడు సమాచారం వ్యాపించడం అటుంచి, నేడు ఏకంగా రెక్కలు కట్టుకుని వేగంగా విస్తరించిఎ్తోంది. కాబట్టి, తప్పుడు సమాచారం సమస్య పరిష్కారం దిశగా డిజిటల్ రంగంలో అడుగుపెట్టడం మునుపటికన్నా ఇప్పుడు మనకు ఎంతో ప్రధానం. ముఖ్యంగా ఈ డిజిటల్ కాలంలో అవాస్తవాలు శరవేగంగా వ్యాపించడం మన ముందున్న తీవ్ర సమస్య. అయితే, 36 శాతం నారీశక్తి భాగస్వామ్యం సహా వినూత్న, ఆవిష్కరణాత్మక, ఉజ్వల మేధా తరం మనకు ఇవాళ ఇక్కడే అందుబాటులో ఉంది. అందువల్ల బలమైన, భవిష్యత్ సంసిద్ధ పరిష్కారాల సృష్టిపై నాకు అపార విశ్వాసం ఉంది. ఈ రోజున విజేతలు చూపిన పరిష్కారాలు కేవలం బహుమతి గెలుచుకునే ఆలోచనలకు పరిమితం కాదు... నైతిక, ఏఐ ఆధారిత పరిష్కారాల ద్వారా సంక్లిష్ట డిజిటల్ ముప్పుల నిరోధంపై ప్రపంచానికి భారత్ మార్గనిర్దేశం చేయగలదని చాటే నమూనాలు" అని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా విజేతలను అభినందిస్తూ- విజయం దిశగా వారి పయనం మొదలైన నేపథ్యంలో వారి పరిష్కారాలు ప్రపంచంపై వాస్తవిక ప్రభావం చూపే క్షణం కోసం తాను ఎదురుచూస్తుంటానని శ్రీ మొహింద్రూ వ్యాఖ్యానించారు. ట్రూత్‌టెల్ హ్యాకథాన్లో భాగంగా ప్రదర్శించిన ఆలోచనలు నిరంతర ప్రగతితో కొత్త శిఖరాలను చేరగలవని, ప్రపంచ వేదికపై ఏఐ ఆవిష్కరణకు నాయకత్వం వహించగలవని ఆయన ప్రగాఢ విశ్వాసం వెలిబుచ్చారు.

అనంతరం ఎలక్ట్రానిక్స్-ఐటీ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ అభిషేక్ సింగ్ మాట్లాడుతూ- "యథాతథ స్వరానుకరణే కాకుండా చిత్రాలు సహా ఏకంగా వ్యక్తి గుర్తింపును కూడా విశ్వసనీయమైనదిగా కృత్రిమ మేధ మనను నమ్మిస్తున్న కాలమిది. కాబట్టి, కాల్పనికత నుంచి వాస్తవాన్ని వేరుచేసి చూపగలగడం ఓ ప్రధాన సమస్యగా మారింది. ఈ సవాలును పరిష్కరించే దిశగా 'ట్రూత్‌టెల్ హ్యాకథాన్'ను ఓ కీలక ముందడుగని అభివర్ణించవచ్చు. ఇందులో పాల్గొనడం ద్వారా వినూత్న పరిష్కారాల రూపకల్పనకు శ్రమించిన వారందరికీ నా హృదయపూర్వక అభినందనలు. తప్పుడు సమాచారం వ్యాప్తి నిరోధం, దాని హానికర పరిణామాల నుంచి సమాజ రక్షణకు ఇక్కడ సాగుతున్న కృషి ఎంతగానో దోహదం చేస్తుంది. బాధ్యతాయుత ఆవిష్కరణల కోసం ఏఐ వినియోగం ద్వారా దేశాన్ని శక్తిమంతం చేసే ఇలాంటి కార్యక్రమాలకు మేం సదా మద్దతిస్తామని పునరుద్ఘాటిస్తున్నాను. మన దేశానికి ఎంతో విలువైనవిగానే కాకుండా తప్పుడు సమాచారంపై ప్రపంచవ్యాప్త పోరాటంలోనూ ఈ పరిష్కారాలు ప్రధాన పాత్ర పోషించగలవని విశ్వసిస్తున్నాను" అని పేర్కొన్నారు.

అలాగే, ఈ హ్యాకథాన్ నిర్వహణపై 'ఐసియా'ను ఆయన అభినందించారు. తద్వారా విశ్వసనీయత పరిరక్షణతోపాటు మన డిజిటల్ కరెన్సీ భవిత రక్షణకు కృషి చేస్తున్నామని శ్రీ సింగ్ వ్యాఖ్యానించారు. తప్పుడు సమాచార వ్యాప్తి నిరోధానికి ఉత్తమ పరిష్కారాన్వేషణ దిశగా ప్రస్తుతం అగ్రస్థానంలో నిలిచిన ఐదు విజేత బృందాలు మరింత కృషి చేయగలవని ఆశాభావం వ్యక్తం చేశారు.

సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సంజీవ్ శంకర్ మాట్లాడుతూ- "నేటి డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారం విసిరే సవాళ్ల పరిష్కారం దిశగా ట్రూత్‌టెల్ హ్యాకథాన్ కీలక ముందడుగు. 'క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్' కింద 32 సవాళ్లతో నిర్వహించిన పోటీల్లో ఇదొకటి. మీడియా-వినోద పరిశ్రమను ప్రభావితం చేసే అత్యంత ప్రధాన సమస్యలలో ఒకదాన్ని పరిష్కరించే దిశగా ప్రపంచవ్యాప్త యువ ఆవిష్కర్తలకు ఇది ఒకే వేదికపైకి తెచ్చింది. తప్పుడు సమాచారం జీవితాలనే కాకుండా సామాజిక సామరస్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. అందుకే తప్పుడు సారాంశాన్ని తక్షణం పసిగట్టి, హెచ్చరించే సాంకేతిక పరిష్కారాన్వేషణ మనకెంతో ముఖ్యం. తదనుగుణంగా స్పందించిన పోటీదారు లందరి ఆవిష్కరణాత్మక ఆలోచనలకు నా అభినందనలు. ఈ కొత్తదనాన్ని నిరంతరం కొనసాగించాల్సిందిగా వారికి నా సూచన. ఈ పరిష్కారాల ప్రభావాన్ని 'వేవ్స్-2025'లో ప్రత్యక్షంగా చూడటానికి మేమెంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నాం. ఆ వేదికపై ఇవన్నీ అంతర్జాతీయ ప్రేక్షకులకు ప్రదర్శితం కావడం ద్వారా బాధ్యతాయుత మీడియా భవితను ప్రభావితం చేయగలవు. భవిష్యత్తు కోసం మరింత అవగాహన సహిత సురక్షిత డిజిటల్ ఆవరణాన్ని మనం సృష్టించగలం'' అని వ్యాఖ్యానించారు.

ట్రూత్‌టెల్ హ్యాకథాన్‌కు 2024 అక్టోబరులో శ్రీకారం చుట్టగా, 300కుపైగా నగరాల నుంచి 36 శాతం మహిళలు సహా విద్యార్థులు, నిపుణుల నుంచి 450కిపైగా విశిష్ట ప

వామ్!: భారత్‌లో మాంగా, యానిమీ బూమ్..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:తన స్వరశక్తిని రేషమ్ తల్వార్ ఎల్లప్పుడూ విశ్వసించేవారు. తన గొంతు పదాలను పలకడానికి మాత్రమే పరిమితం కాదని, దానిలో భావాలు, భావోద్వేగాలు, పాత్రలకు ప్రాణం పోసే శక్తి ఉందని దివ్యాంగురాలైన ఆమెకు తెలుసు. అంధత్వం తన ఎదుగుదలకు అడ్డంకిగా మారకూడదని నిర్ణయించుకున్న రేషమ్.. పోటీ ఎక్కువగా ఉన్న వాయిస్ యాక్టింగ్ (డబ్బింగ్) రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఢిల్లీలో జరిగిన వేవ్స్ యానిమీ, మాంగా పోటీ (వామ్!)లో వాయిస్ యాక్టింగ్ విభాగంలో విజేతగా నిలిచి మరింత ఉన్నత స్థానానికి ఆమె చేరుకున్నారు. ఎలాంటి అవరోధాన్నైనా తన కళాప్రతిభతో అధిగమించగలనని నిరూపించారు. రేడీయో జాకీ, వాయిస్ ఓవర్, ఆడియో ఎడిటింగ్‌లో తన నైపుణ్యాన్ని ఇప్పటికే ఆమె నిరూపించుకున్నప్పటికీ, తన ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప వేదికను వామ్!! అందించింది. ఆమె ప్రతిభ గురించి ఈ రంగంలోని దిగ్గజాలకు తెలియడంతో పాటు కొత్త అవకాశాల తలుపులు ఆమె కోసం ఇప్పుడు తెరుచుకున్నాయి. వామ్!! కేవలం పోటీగా మాత్రమే పరిమితం కాలేదని, సృజనాత్మక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించే ఉద్యమమని ఇలాంటి విజయ గాథలు నిరూపిస్తున్నాయి.

మీడియా అండ్ ఎంటర్‌టైన్మెంట్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా (ఎంతఏఐ) సహకారంతో భారత్‌లో యానిమీ, మాంగా పట్ల విస్తరిస్తున్న ఆసక్తిని ప్రోత్సహించడానికి, క్రియేటర్లు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఈ కార్యక్రమాన్ని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. ప్రఖ్యాత జపనీస్ శైలులను ప్రాంతీయంగా అభివృద్ధి చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను నిరూపించుకొనేలా కళాకారులను ప్రోత్సహిస్తుంది. అలాగే ఈ రంగంలో తమ ప్రయాణం ప్రారంభించిన ప్రతిభావంతులకు ప్రచురణ, పంపిణీ అవకాశాలను కల్పిస్తోంది. రాష్ట్రాల స్థాయిలో ఈ పోటీలు 11 నగరాల్లో జరుగుతాయి. జాతీయ స్థాయిలో నిర్వహించే గ్రాండ్ ఫినాలే ముంబయిలో జరిగే వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సదస్సు (వేవ్స్) - 2025లో జరుగుతుంది.

ముంబయిలోని జియో వరల్డ్ సెంటర్లో మే 1 నుంచి 4 వరకు జరిగే వేవ్స్ 2025లో వామ్!! ముఖ్యమైన కార్యక్రమం. పాత్రికేయం, వినోద రంగాల్లో భారత్‌ను అంతర్జాతీయ శక్తిగా మార్చడమే వేవ్స్ లక్ష్యం. దావోస్, కేన్స్ తరహా కార్యక్రమాల స్ఫూర్తితో దీన్ని నిర్వహిస్తున్నారు. చలనచిత్రాలు, ఓటీటీ వేదికలు, గేమింగ్, కామిక్స్, డిజిటల్ మీడియా, ఏఐ, అభివృద్ధి చెందుతున్న ఏవీజీసీ - ఎక్స్ఆర్ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్టెండెడ్ రియాల్టీ) రంగాలను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చిన మొట్టమొదటి కార్యక్రమం ఇది. పాత్రికేయ, వినోద రంగంలో 2029 నాటికి 50 బిలియన్ డాలర్ల మార్కెట్‌ను చేరుకోవాలని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ప్రయాణాన్ని వేగవంతం చేసే ఉత్ప్రేరకంగా వేవ్స్ పనిచేస్తుంది.

వేవ్స్‌లో ప్రధాన కార్యక్రమమైన క్రియేట్ ఇన్ ఇండియా (సీఐసీ) ఛాలెంజ్‌లో భాగంగా వివిధ స?జనాత్మక రంగాల్లో దాగున్న ప్రతిభను వెలికితీసి, ప్రోత్సహించేందుకు వరుస పోటీలను నిర్వహిస్తున్నారు. ఉత్సాహంగా ప్రారంభించిన సీఐసీ మొదటి సీజన్‌కు 77,000కు పైగా ఎంట్రీలు వచ్చాయి. వారిలో 35 దేశాలకు చెందిన 500 మంది పోటీదారులు సైతం ఉన్నారు. పెద్దమొత్తంలో వచ్చిన ఈ దరఖాస్తుల నుంచి ఎంపికైన 725 మంది ఉత్తమ క్రియేటర్లు వేవ్స్ గ్రాండ్ ఫినాలేలో తమ ప్రతిభను ప్రదర్శిస్తారు. భారత్‌లో విస్తృతమైన భాష, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ప్రాంతీయ కథనాలను ఈ పోటీలు ప్రదర్శిస్తాయి. సీఐసీలో నిర్వహించే కార్యక్రమాల్లో వామ్!! ప్రత్యేకమైనది. యానిమీ, మాంగా డొమైన్లపై దృష్టి సారించి తమ ప్రతిభను నిరూపించుకొనే అవకాశాన్ని ఔత్సాహికులకు, నిపుణులకు అందిస్తుంది. ప్రతిభావంతులను వెలికితీయడంతో పాటు ప్రతిభకు, పరిశ్రమలో అవకాశాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి వారి కలలను కెరీర్‌గా మలిచేందుకు తోడ్పడుతుంది.

భారత ప్రజలకు మాంగా, యానిమీ గురించి తెలుసుకోవడంలో సహకరిస్తున్న వామ్!!ను ప్రశంసించాల్సిందే. మాంగా గురించి సరళంగా చెప్పాలంటే జపాన్‌లో ప్రారంభమైన ఒక తరహా కామిక్ పుస్తకం లేదా గ్రాఫిక్ నవల. ఉత్తేజపరిచే సాహస యాత్రలు, మధురమైన ప్రేమకథలు, భయపెట్టే హారర్ కథలు, కల్పనాత్మక కథలు ఇలా ఏవైనా సరే కామిక్స్ తరహాలోనే ఉంటాయి. మాంగాను ప్రత్యేకంగా మార్చింది అందులోని పాత్రల రూపమే. సాధారణంగా మాంగా పాత్రలకు జీవం నిండిన పెద్ద కళ్లు ఉంటాయి. అలాగే ఈ బొమ్మలు కథను బట్టి చాలా సాధారణంగా లేదా ప్రతి అంశం ప్రస్ఫుటంగా కనిపించేలా ఉంటాయి. సాధారణ పుస్తకాల మాదిరిగా కాకుండా మాంగా పుస్తకాలను కుడి నుంచి ఎడమకు చదువుతాం. మొదట ఇవి మ్యాగజైన్లలో ధారావాహికలుగా ప్రచురితమవుతాయి. తర్వాత 'టాంకోబోన్' అని పిలిచే పుస్తకంగా ప్రచురిస్తారు. మాంగా కథలకు స్వరాలు, కదలికలు జోడించి తెర మీద కార్టూన్ రూపంలో ప్రాణం పోయడమే యానిమీ. దీనిలో అందరి ఆసక్తులకు తగిన కథలుంటాయి - బాలుర కోసం యాక్షన్, స్నేహం నిండిన 'షోనెన్', బాలికల కోసం ప్రేమకథలపై దృష్టి సారించిన 'షోజో', పురుషుల కోసం గాఢమైన ఆలోచనలతో నిండిన 'సీనెన్', మహిళల కోసం వాస్తవంగా అనిపించే రోజువారీ జీవితం, ప్రేమకథలు అందించే 'జోసీ' లాంటివి ఉన్నాయి.

గత పదేళ్లుగా భారత్‌లో మాంగా, యానిమీ విశేష ప్రాచుర్యం పొందుతున్నాయి. సులభంగా లభ్యమవుతున్న వాటిని ఇష్టపడే వారు చాలామంది ఉన్నారు. దేశంలో యానిమీని ఇష్టపడుతున్నవారు దాదాపుగా 180 మిలియన్ల మంది ఉన్నారు. తద్వారా ప్రపంచంలో చైనా తర్వాత యానిమీకి డిమాండ్ ఎక్కువగా ఉన్న రెండో అతి పెద్ద మార్కెట్‌గా భారత్ నిలిచింది. ఈ అభిమానులు అంతర్జాతీయంగా యానిమీ రంగాన్ని మరింత ప్రాచుర్యం పొందేలా ప్రధాన పాత్ర పోషించి, 60 శాతం వృద్ధి రేటుతో ముందుకు నడిపిస్తారని అంచనా వేస్తున్నారు. నారుటో, డ్రాగన్ బాల్, ఒన్ పీస్, అటాక్ ఆన్ టైటాన్, మై హీరో అకాడమియా లాంటి హిట్ షోలు, భారత్ వ్యాప్తంగా విశేష ఆదరణ పొందాయి. అలాగే ఈ కథలను ఇక్కడి ప్రజలు ఎంతా ఇష్టపడతారో చూపించాయి.

భారత్‌లోని యానిమీ మార్కెట్ విలువ 2023లో 1,642.5 మిలియన్ డాలర్లు. 2032 నాటికి 5,036.0 మిలియన్ డాలర్లను చేరుకోవాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, క్రంచీరోల్, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లాంటి వేదికలు యానిమీను సబ్ టైటిళ్లతో ప్రసారం చేస్తుండటం వల్ల భారత ప్రేక్షకులు వాటిని ఆస్వాదిస్తున్నారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లాంటి ఈ-కామర్స్ వెబ్సైట్లతో పాటు కొన్ని ప్రత్యేక దుకాణాల్లో మాంగా కామిక్ పుస్తకాలు సులభంగా లభిస్తున్నాయి. యానిమీ, మాంగా రంగం ఇంతగా విస్తరిస్తున్నప్పటికీ భారత్ నిపుణుల కొరతను ఎదుర్కొంటోంది. దీనిని భర్తీ చేయడానికే దేశీయంగా ఉన్న క్రియేటర్లను వామ్!! ప్రోత్సహిస్తుంది.

వామ్! ద్వారా ప్రపంచానికి తెలిసిన వాటిలో రేషమ్ కథ ఒక ఉదాహరణ మాత్రమే. వారణాసిలో జరిగిన మాంగా (విద్యార్థి విభాగం) పోటీల్లో సన్‌బీమ్ వరుణకు చెందిన ఉన్నతపాఠశాల విద్యార్థిని ఏంజెల్ యాదవ్.. న్యాయనిర్ణేతలను ఆశ్చర్యానికి గురి చేసింది. ఆమె ప్రతిభను గుర్తించిన కోల్‌కతాలోని వైభవీ స్టూడియో ఆమెకు ఉద్యోగం ఇచ్చింది. ఈ రంగంలో చిన్న వయసులో కూడా గొప్ప ప్రభావాన్ని చూపగలరని ఈ ఉదాహరణ మనకు తెలియజేస్తుంది. వామ్! భువనేశ్వర్లో పాల్గొన్న మాంగా ఆర్టిస్ట్ రణదీప్ సింగ్‌ది మరో విజయ గాథ. ఆయన రూపొందించిన మాంగా ముద్రణకు సిద్ధంగా ఉందని జడ్జిలు మెచ్చుకున్నారు. ఓ వైపు తన మాంగాపై పని చేస్తూనే మరో వైపు వైభవీ స్టూడియోస్ నుంచి పెయిడ్ ప్రాజెక్టులను రణదీప్ అందుకుంటున్నారు. ఈ ఉదాహరణలు వామ్! ప్రజల జీవితాలను ఎలా మార్చగలదో చూపిస్తుంది. అలాగే వారి ఆసక్తులను వాస్తవ కెరియర్‌గా మార్చుకొని, ఈ రంగంలో ప్రముఖ నిపుణుల సాయాన్ని పొందే అవకాశం కల్పిస్తుంది.

పెద్ద వ్యాపార సంస్థల నుంచి వామ్! కు మద్దతు లభిస్తోంది. భవిష్యత్తులో జరిగే ప్రతి వామ్! కార్యక్రమానికి కచ్చితంగా హాజరవుతానని బీఓబీ పిక్చర్స్ డైరెక్టర్ శ్రీకాంత్ కొణతం హామీ ఇచ్చారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్న ప్రతిభావంతులను అన్వేషించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టూన్‌సూత్రకు చెందిన నవీన్ మిరండా విజేతలకు వెబ్ టూన్ రంగంలో పంపిణీ అవకాశాలను అందిస్తున్నారు. ఈటీవీ బాల భారత్‌కు చెందిన రాజేశ్వరీ రాయ్ యానిమీ రంగంలో అవకాశాలను కల్పిస్తున్నారు. మధ్య భారత్‌లో అతి పెద్ద యానిమేషన్ స్టూడియోను ప్రారంభించిన నీలేష్ పటేల్ మరో అడుగు ముందుకు వేసి విజేతలకు ఉద్యోగాలు, ఫ్రెలెన్సర్లకు ఇంటర్న్‌షిప్పులు అందిస్తున్నారు. ఇవన్నీ మాటలకు మాత్రమే పరిమితమయ్యే హామీలు కాదు. ఈ పోటీల్లో పాల్గొన్న వారు అంతర్జాతీయ మార్కెట్లో రాణించేలా వామ్ ! తోడ్పడుతుంది.

అన్ని వర్గాలకు చెందిన వారి సృజనాత్మకత సామర్థ్యాన్ని ప్రోత్సహించడమే వామ్!ను ప్రత్యేకంగా నిలిపింది. అంధురాలైన వాయిస్ యాక్టర్ రేషమ్, టీనేజీ మాంగా కళాకారిణి ఏంజెల్ లేదా అనుభవజ్ఞుడైన నిపుణుడు రణదీప్ లాంటి వారంతా ఒకే వేదికపై నిలబడే అవకాశాన్ని ఇది కల్పిస్తోంది. వేవ్స్ - 2025లో భాగంగా నిర్వహిస్తున్న వామ్! తన పరిధిని కేవలం పోటీలకే పరిమితం చేయకుండా, భారత్‌లోని సృజనాత్మక ప్రతిభను ఎలా వెలికితీసి, ప్రోత్సహించాలో చూపిస్తుంది. ఈ సదస్సులో జానపద వారసత్వంతో పాటు ఆధునిక పద్ధతులైన యానిమీ, మాంగా లాంటి వాటిని కూడా అనుసరిస్తున్న భారతీయ కథకుల నైపుణ్యాన్ని ప్రపంచం వీక్షించనుంది. రేషమ్‌తో సహా ఇతరులకు విజయాన్ని మాత్రమే కాకుండా కాలం గడిచే కొద్దీ మరింతగా ప్రకాశించే అద్భుతమైన భవిష్యత్తును వామ్! అందించింది.

తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీంకోర్టు సీరియస్

-ఆయన వద్ద పెండింగ్‌లో ఉన్న 10 బిల్లులకు క్లియరెన్స్ ఇస్తూ ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. రాష్ట్ర అసెంబ్లీ పంపిన బిల్లులను తన వద్దే పెట్టుకునే వీటో అధికారం గవర్నర్‌కు లేదని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. జస్టిస్ జేబీ పర్దివాలా, ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ తీర్పు వెలువరించింది. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి చర్యలు అక్రమం అని పేర్కొన్న కోర్టు.. ఆయన వద్ద పెండింగ్‌లో ఉన్న 10 బిల్లులకు క్లియరెన్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర శాసనసభ నుంచి వచ్చిన బిల్లులకు గవర్నర్ తప్పనిసరిగా అనుమతి ఇవ్వాలని, అయితే బిల్లులో వైరుధ్యం ఉంటే దాన్ని తిరస్కరించాలని కోర్టు పేర్కొన్నది.తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు కోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది.పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదు అని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని కోర్టు తెలిపింది.2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లలను తమిళనాడు అసెంబ్లీ.. గవర్నర్ అనుమతి కోసం పంపింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు తమిళనాడు సర్కారు తన పిటీషన్‌లో సుప్రీంకు తెలిపింది.

ఆరెస్సెస్ సిద్ధాంతాలు పటేల్ భావజాలానికి వ్యతిరేకం : మల్లికార్జున్ ఖర్గే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: బీజేపీ , ఆరెస్సెస్ లపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. దేశం కోసం పోరాడిన జాతీయ నాయకులపై కుట్ర పన్నుతున్నారని విమర్శించారు.

ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు సర్దార్ వల్లభాయ్ పటేల్ భావజాలానికి వ్యతిరేకమంటూ విమర్శించారు.

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంగళవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భావజాలానికి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో ఏమాత్రం పాలు పంచుకోని వాళ్లు ఇప్పుడు పటేల్ వారసులంటూ ప్రకటించుకోవడం హాస్యాస్పదమని చెప్పారు. బీజేపీ, ఆరెస్సెస్ కలిసి జాతీయ నాయకులపై కుట్ర పన్నుతున్నాయని మండిపడ్డారు.

బీజేపీ, ఆరెస్సెస్ దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారని ఖర్గే విమర్శించారు. దేశంలోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉందని, స్వాతంత్ర్య సమరంలో ఎంతో పోరాడిందని అన్నారు.

అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని అంతం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ మధ్య మంచి అనుబంధం ఉండేదని అన్నారు. ఆ నేతలిద్దరు దేశం కోసం కలిసికట్టుగా పని చేశారని చెప్పారు. అలాంటిది ఆ ఇద్దరు నాయకులు ఒకరితో మరొకరు వ్యతిరేకంగా ఉండేవారని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

నెహ్రూ, పటేల్ మధ్య నిత్యం ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవని, అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారని, పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవమని ఖర్గే చెప్పారు. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారని అన్నారు. పటేల్ సౌలభ్యాన్ని దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారని గుర్తుచేశారు. అలాంటి గొప్ప నాయకులపై బీజేపీ, ఆరెస్సెస్ కలిసి కుట్ర చేస్తున్నాయని విమర్శించారు.

పేదోడి రైలు..గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్

-ఈ రైలులో ప్రయాణానికి కిలో మీటరుకు కేవలం 68 పైసలు మాత్రమే చార్జీ

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారతీయ రైల్వే నిత్యం లక్షలాది మంది గమ్యస్థానాలకు చేరుస్తున్నది. ఇందులో అత్యాధునిక సౌకర్యాలను బట్టి ప్రయాణికుల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నది. రైలు స్లీపర్, జనరల్ కోచ్‌లు, చైర్‌కార్, ఏసీ కోచ్‌లలో చార్జీలు ఎక్కువగా ఉంటాయి. అలాగే, వందే భారత్, రాజధాని, శతాబ్ది రైళ్లలోనూ టికెట్ల ధరలు భారీగా ఉంటాయి. అయినా, చాలామంది టికెట్ల ధరలు ఏమాత్రం లెక్క చేయకుండా రైళ్లలో ప్రయాణం చేసేందుకు ఆసక్తి చూపుతుంటారు. రైలు ప్రయాణ వేగం, అందులో అందించే సేవల కారణంగా టికెట్ల ధరలు భారీగా ఉంటాయి.డిమాండ్, సీట్ల లభ్యతను బట్టి కూడా ఆయా రైళ్లలో టికెట్ల ధరలు మారుతూ వస్తుంటాయి. ఇందులో ధరలు కొన్ని సార్లు విమాన టికెట్లతో సమానంగా ఉంటాయి. అయితే, ప్రీమియం రైళ్లలో అందించే సౌకర్యాలతో సమానంగా మధ్య తరగతి, దిగువ ఆదాయ వర్గాల ప్రయాణికులు సైతం ఏసీ కోచ్‌లలో ప్రయాణించేలా ఈ రైలును అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. స్పీడ్ పరంగా ఈ రైలు సైతం వందే భారత్, రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో పోటీపడడం విశేషం. ఇంతకీ ఆ రైలు పేరు ఏంటో చెప్పలేదు కదూ.. అదేనండి గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలులో ప్రయాణానికి కిలో మీటరుకు కేవలం 68 పైసలు మాత్రమే చార్జీ వసూలు చేస్తారు.కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన వందే భారత్ రైలు సగటు వేగం గంటకు 66 నుంచి 96 కిలోమీటర్ల వేగం కాగా.. గరీబ్ రథ్ రైలు సగటు వేగం గంటకు 70 నుంచి 75 కిలోమీటర్లు. అలాగే, రైలులో ఫుల్ ఏసీ సౌకర్యం అంటుంది. ఇక చార్జీలు కూడా తక్కువగానే ఉంటాయి. ఈ చార్జీతోనే ఏసీ కోచ్‌లోనే ప్రయాణం చేయొచ్చు. అందుకే ఈ రైలును పేదల రాజధాని ఎక్స్‌ప్రెస్‌గా పిలుస్తుంటారు. తక్కువ ఖర్చుతో ఏసీ కోచ్‌లలో పేదలు ప్రయాణించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ రైలును 2006 అక్టోబర్‌లో తొలిసారిగా పట్టాలెక్కించింది. తొలి రైలు బిహార్‌లోని సహర్సా నుంచి అమృత్‌సర్‌కు నడిచిందింది. ప్రస్తుతం ఈ రైలు దేశవ్యాప్తంగా 26 మార్గాల్లో నడుస్తున్నది. ఢిల్లీ-ముంబయి, పాట్నా-కోల్‌కతా తదితర మార్గాల్లో నడుస్తున్నది. ఇక చెన్నై నుంచి ఢిల్లీ హజ్రత్ నిజాముద్దీన్ మధ్య నడుస్తుండగా.. ఇదే దేశంలో అత్యధిక దూరం ప్రయాణించే గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ కావడం విశేషం. ఈ రైలు 2075 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. రైలు చెన్నై నుంచి ఢిల్లీకి 28 గంటల 30 నిమిషాల్లో చేరుతుంది. ఈ రైలులో టికెట్ ధర రూ.1500 మాత్రమే. ఇక గరీబ్ రథ్ రైళ్లు ఎప్పుడూ ఫుల్ బిజీగా ఉంటాయి. దాంతో టికెట్ల పొందడం కష్టమే. ఇక తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణ మధ్య ఓ గరీబ్ రథ్ రైలు నడుస్తుంది. విశాఖపట్నం ? సికింద్రాబాద్ (12739-12740) మధ్య రైలు రాకపోకలు సాగిస్తుంది. అలాగే, సికింద్రాబాద్ నుంచి కర్నాటకలోని యశ్వంత్‌పూర్ (12735-12736) మధ్య మరో రైలు నడుస్తుంది. ఆయా రైళ్లకు ప్రయాణికుల నుంచి ఫుల్ డిమాండ్ ఉన్నది.

బెదిరిస్తే.. బెదురుతామా ఏందీ..?

ట్రంప్ హెచ్చరికలపై ఘాటుగా స్పందించిన చైనా..!

న్యూ డిల్లీ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అదనంగా 50శాతం సుంకాలు విధిస్తామన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులపై చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకునేందుకు ప్రతిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. చైనాపై ప్రతీకార సుంకాలు విధించడం ఏకపక్షమని, రెచ్చగొట్టే చర్యలని ఆ దేశ వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రతీకార సుంకాలపై తాము సైతం ప్రతీకారంగా సుంకాలను విధించామని.. భవిష్యత్‌లో మరిన్ని సుంకాలు విధిస్తామని స్పష్టం చేసింది.సార్వభౌమత్వం, భద్రత, అభివృద్ధి ప్రయోజనాలను కాపాడుకునేందుకు చైనా ఈ చర్యలు తీసుకుందని తెలిపింది. సాధారణ అంతర్జాతీయ వాణిజ్య క్రమాన్ని కొనసాగించేందుకు ఉద్దేశించిన పూర్తిగా చట్టబద్ధమైన చర్య అని.. చైనాపై సుంకాలు పెంచుతామని అమెరికా బెదిరించడం తప్పు అని పేర్కొంది. ఇది మరోసారి అమెరికా బ్లాక్ మెయిలింగ్ వైఖరిని బహిర్గతం చేసిందని.. దీన్నీ చైనా ఎప్పటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. యూఎస్ అదే మార్గంలో వెళ్తే.. చైనా చివరి వరకు పోరాడుతుందని చెప్పింది.

ఇంతకీ ట్రంప్ ఏమన్నారంటే..?

డొనాల్డ్ ట్రంప్ సోమవారం చేసిన వ్యాఖ్యలపై చైనా మంత్రిత్వశాఖ ఈ వ్యాఖ్యలు చేసింది. ట్రంప్ చైనాపై అదనంగా సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. అమెరికా ప్రకటించిన ప్రతీకార సుంకాలపై చైనా 34శాతం సుంకాలను ప్రకటించింది. అయితే, దీనిపై ట్రంప్ సోమవారం ఘాటుగా స్పందించారు. ఏప్రిల్ 8 నాటికి చైనా ప్రకటించిన సుంకాలను వెనక్కి తీసుకోవాలని హుకూం జారీ చేశారు. లేకపోతే 50శాతం సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. కొత్త సుంకాలు 9వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా స్పష్టం చేశారు. దాంతో పాటు చైనాతో జరుపనున్న అన్ని చర్చలు సైతం రద్దవుతాయని స్పష్టం చేశారు.వాస్తవానికి, ఈ నెల 2న భారత్‌పై 26శాతం ప్రతీకార సుంకాలను విధిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. వియత్నాంపై 46శాతం, చైనాపై 34శాతం, తైవాన్‌పై 32శాతం, దక్షిణ కొరియాపై 25శాతం, జపాన్‌పై 24శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20శాతం సుంకాలు విధిస్తున్నట్లు తెలిపారు. ఆయా దేశాలపై అమెరికాపై ఎక్కువ సుంకాలు విధిస్తున్నాయని.. అందుకే ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. దాంతో భారత్ సహా అనేక దేశాల్లో ద్రవ్యోల్బణం, మాంద్యం భయాలు పెరిగాయి. ట్రంప్ సుంకాలను తీసుకోవాలని చైనా ఆలోచిస్తున్నది. ప్రపంచ దేశాల శ్రేయస్సు తనపైనే ఆధారపడి ఉందనే సందేశాన్ని పంపాలనుకుంటున్నది. అమెరికాతో పోలిస్తే చైనా సైతం స్థిరమైన ఆర్థిక భాగస్వామిగా ప్రపంచ దేశాలకు చూపించాలనుకుంటున్నది. ఈ క్రమంలో ట్రంప్ సుంకాల విషయంలో యూఎస్‌తో చైనా ఢీ అంటే ఢీ అంటున్నది. అమెరికా బెదిరింపులకు తాము భయపడమని.. ఈ తరహా, ఒత్తిడి, బెదిరింపులు మంచిది కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ప్రతినిధి లియు పెంగ్యుని మీడియా ట్రంప్ డెడ్‌లపై ప్రశ్నించింది. దీనికి పెంగ్యు స్పందిస్తూ.. ట్రంప్ టారిఫ్ ఒత్తిడి, బెదిరింపులకు లొంగబోమని.. చైనా మెరుగైన సంబంధాలు కొనసాగించాలంటే ఒత్తిడి, బెదిరింపులకు సరికావన్నారు. చైనా తన చట్టబద్ధమైన హక్కులతో పాటు ప్రయోజనాలను కాపాడుకుంటుందన్నారు.

సాయి నాధుని సేవలో మోహన్ బాబు

షిరిడి, ఏప్రిల్ 8: టాలీవుడ్ నటుడు, నిర్మాత డా. మోహన్ బాబు నేడు షిర్డీ శ్రీ సాయిబాబా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తన కొత్త చిత్రం భక్తకన్నప్ప విజయవంతం కావాలని శ్రీ సాయి పాదాలను ప్రార్థించారు. అనంతరం శ్రీ సాయి బాబా సంస్థాన్ తరపున డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ భీమ్‌రాజ్ దారాడే ఆయనకు శాలువా, సాయి విగ్రహంతో సత్కరించారు, ఈ సందర్భంగా ఆలయ అధిపతి విష్ణు థోరట్, పౌరసంబంధాల అధికారి తుషార్ షెల్కే పాల్గొన్నారు. ఇక శ్రీ సాయిబాబా సంస్థాన్ నూతన కార్యక్రమాలను తెలుసుకుని ఇక్కడి పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు మోహన్ బాబు. డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భీమ్‌రాజ్ దారాడే కూడా శ్రీ సాయిబాబా కృపతో ఈసారి తన సినిమా విజయం సాధించి అందరి హృదయాల్లో స్థానం సంపాదించుకుంటుందనే భావనను వ్యక్తం చేశారు.

10 న మదర్స్ మిల్క్ బ్యాంక్ ప్రారంభం

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);10 న ధాత్రి సమగ్ర చనుబాలివ్వడం నిర్వహణ కేంద్

వేర్పాటువాదానికి మరి మూడు గ్రూపులు గుడ్‌బై

శ్రీనగర్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జమ్మూ కాశ్మీర్ ఇస్లామిక్ పొలిటికల్ పార్టీ, జమ్మూ కాశ్మీర్ ముస్లిం డెమోక్రాటిక్ లీగ్, కాశ్మీర్ ఫ్రీడమ్ ఫ్రంట్ వేర్పాటువాద సంస్థ హురియత్ కాన్ఫరెన్స్ (హెచ్సి) నుంచి తప్పుకున్నాయని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం ప్రకటించారు.

ఇంత వరకు జమ్మూ కాశ్మీర్‌లో అటువంటి 11 సంస్థలు వేర్పాటువాదానికి స్వస్తి పలికాయి. వాటి చర్య రాజ్యాంగంలో ప్రజల విశ్వాసాన్ని ప్రదర్శించిందని అమిత్ షాస్పష్టం చేశారు. 'మరి మూడు సంస్థలు, జమ్మూ కాశ్మీర్ ఇస్లామిక్ పొలిటికల్ పార్టీ, జమ్మూ కాశ్మీర్ ముస్లిం డెమోక్రాటిక్ లీగ్, కాశ్మీర్ ఫ్రీడమ్ ఫ్రంట్ హురియత్‌తో సంబంధం లేదని స్వయంగా ప్రకటించాయి. లోయలో భారత రాజ్యాంగం పట్ల ప్రజల విశ్వాసానికి అది ప్రధాన సూచిక' అని అమిత్ షా 'ఎక్స్'లో రాశారు.

జమ్మూ కాశ్మీర్‌లో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా పర్యటన మధ్యలో ఈ ప్రకటన వెలువడింది.సమైక్య, శక్తిమంత భారత్ కోసం ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యానికి ఇప్పుడు మరింత బలం చేకూరిందని, ఇంత వరకు అటువంటి 11 సంస్థలు వేర్పాటువాదానికి స్వస్తి పలికి, మోడీ లక్ష్యానికి తిరుగులేని మద్దతు ప్రకటించాయని అమిత్ షా తెలియజేశారు.

కితం నెల వేర్పాటువాదుల బృహత్ కూటమి హురియత్ కాన్ఫరెన్స్ నుంచి పలు సంస్థలు తప్పుకున్నాయి. హురియత్‌తో ఇక సంబంధం లేదని ప్రకటించిన సంస్థల్లో షహీద్ సలీమ్ నేతృత్వంలోని జమ్మూ కాశ్మీర్ పీపుల్స్ మూవ్‌మెంట్, న్యాయవాది షఫీ రెషి నేతృత్వంలోని జమ్మూ కాశ్మీర్ డెమోక్రాటిక్ పొలిటికల్ మూవ్‌మెంట్, మొహ్మద్ షరీఫ్ నర్తాజ్ నాయకత్వంలోని జమ్మూ కాశ్మీర్ ఫ్రీడమ్ మూవ్‌మెంట్ ఉన్నాయి.మార్చి 25వ ఆ సంస్థలు ఆ ప్రకటన చేసినప్పుడు మోడీ ప్రభుత్వ ఏకీకరణ విధానాలు జమ్మూ కాశ్మీర్ నుంచి వేర్పాటువాదాన్ని 'దూరం చేశాయి' అని అమిత్ షా చెప్పారు.

రెండు రోజుల తరువాత మరి రెండు హురియత్ భాగస్వామ్య సంస్థలు జమ్మూ కాశ్మీర్ తెహ్రీకీ ఇస్తెక్‌లాల్, జమ్మూ కాశ్మీర్ తెహ్రీకీ ఇస్తికామత్ హురియత్‌తో తెగతెంపులు చేసుకుంటున్నట్లు ప్రకటించాయి. జమ్మూ కాశ్మీర్ తెహ్రీకీ ఇస్తెక్‌లాల్‌కు గులామ్ నబీ నాయకత్వం వహిస్తుండగా జెకె తెహ్రీకీ ఇస్తికామత్‌కు గులామ్ నబీ వర్ నేతృత్వం వహిస్తున్నారు.

పవన్ కు మోడీ ఫోన్ .. సింగపూర్ కు జనసేనాని

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పవన్ కు ఫోన్ చేసి అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ప్రధాని.. సింగపూర్ అవసరమైన సాయం చేయాలని ఇప్పటికే అక్కడి విదేశాంగ శాఖ అధికారులను అదేశించినట్లు పవన్ కు తెలిపారు.. ఈ సమయంలో అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

సింగపూర్ బయలుదేరిన పవన్, చిరంజీవి కుటుంబం

మరోవైపు, విశాఖ పర్యటన ముగించుకున్న పవన్ కల్యాణ్ ప్రత్యేక విమానంలో సింగపూర్ బయల్దేరి వెళ్లారు. అలాగే చిరంజీవి దంపతులు సైతం సింగపూర్ బయల్దేరారు..

ప్రమాదం ఎలా జరిగింది..

కాగా, పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా ప్రస్తుతం సింగపూర్లో పిల్లలతో కలిసి ఉంటున్నారు.. ముఖ్యంగా ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఆమె ఇండియాకి వస్తూ తన భర్తను కలుస్తూ ఉంటారు. అయితే ఎప్పటిలాగే మార్కు శంకర్ రివర్ వ్యాలీ లో ఉన్న రోడ్ నెంబర్ 278 లో స్కూల్ కి నేడు చేరుకున్నారు. అయితే ఉదయం 9:45 గంటలకు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో వెంటనే అక్కడి యాజమాన్యం సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ కి సమాచారం అందించారు.

కుకింగ్ స్కూల్లో మంటలు

ఇకపోతే ఇది టొమాటో కుకింగ్ స్కూల్.. ఇది వంట పాఠశాలను నిర్వహిస్తోంది. న్యూటన్ షో బ్యాసర్ కింద విద్యా శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తూ వుంటుంది. ఇక ఇక్కడే మార్క్ శంకర్ విద్యను అభ్యసిస్తూ ఉండగా.. అది కుకింగ్ పాఠశాల కాబట్టి ఏదైనా తప్పిదం వల్ల అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చు అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముందుగా మూడంతస్తుల భవనంలోని 2,3వ అంతస్తులలో మంటలు చెలరేగాయి. ఇక వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని.. పెద్దపెద్ద నిచ్చెనలు, కంబైన్డ్ ప్లాట్ఫామ్ నిచ్చెనలను వేసి మరి 15 మంది పిల్లలతో పాటు నలుగురు పెద్దలను రక్షించారు. ఇకపోతే పెద్ద ఎత్తున పొగ వెలువడడంతో పిల్లల ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్ళిందని ,దీంతో పిల్లలను హుటాహుటిన హాస్పిటల్ కి కూడా చేర్చినట్లు సమాచారం. అంతేకాదు ఇక్కడ సమీప ప్రాంతంలో ఉన్న దాదాపు 80 మందిని పోలీసులు అలాగే ఎస్సిడిఎఫ్ సిబ్బంది కాళీ చేయించారు. మొత్తం 19 మందిని హాస్పిటల్ కు తరలించినట్లు ఎస్సిడిఎఫ్ స్పష్టం చేసింది. గాయపడిన వారిలో ఒక విద్యార్థి చికిత్స పొందుతూ మరణించినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు.. మార్క్ శంకర్ తో పాటు మిగిలిన 18 మంది క్షేమంగా ఉన్నారని తెలిపారు.. అందరికీ చికిత్స చేస్తున్నామని, ఏ ఒక్కరికి ప్రాణాపాయం లేదని వైద్యులు వెల్లడించారు.

ఒకటవ పట్టణ సిపిఐ కౌన్సిలింగ్ సమావేశంలో పగడాల

ఖమ్మం, ఏప్రిల్, 8: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం వన్ టౌన్ ఏరియా సిపిఐ కౌన్సిల్ సమావేశం మేకల పుల్లయ్య అధ్యక్షతన జరిగింది,ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బిజీ క్లైమేట్ కార్పోరేటర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పగడాల మల్లేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు(ఖమ్మం నగర సహాయ కార్యదర్శి) మాట్లాడుతూ...ఈనెల 10న పావటవల్లిలో జరిగే సీనియర్ నాయకులు ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఈ జిల్లా సిపిఐ పార్టీ ఉద్యమంలో ఒకరు కామ్రేడ్ మహమ్మద్ రజబ్ అలీ వర్ధంతి అదే విధంగా పావటవల్లి లో ఐదు సార్లు సర్పంచిగా పనిచేసిన సహచరులు కామ్రేడ్ కూరాకుల నరసయ్య వర్ధంతి జరుగుతుందని ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరుతూ అదేవిధంగా ఖమ్మం 1 టౌన్ ప్రాంతంలో సిపిఐ పార్టీని బలోపేతం చేయాలని శాఖ మాహాన భలు జరపాలని వన్ టౌన్ ప్రాంత లో ఉన్న అన్ని డివిజన్లో శాఖలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సహాయ కార్యదర్శి ఎస్కె.యాకూబ్, ఖమ్మం నగర నాయకులు మాడుగుల నాగేశ్వరరావు, మలకొండయ్య, వన్ టౌన్ ఏరియా మహిళా సమైక్య అధ్యక్షులు నారపోగు నాగమణి, కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హనుమంతరావు, 42వ డివిజన్ కార్యదర్శి ముత్తబోయిన రవి, 19వ డివిజన్ కార్యదర్శి మెంటం రవి, 22వ డివిజన్ కార్యదర్శి కారం సామేలు, 18వ డివిజన్ కార్యదర్శి కృష్ణ, నగర నాయకులు సిద్ది శ్రీనివాసరావు, శీలం నాగేశ్వరరావు, బత్తుల జయరాం, శ్రీరామ్, దుర్గ, సజ్జ రంగయ్య, ఎర్రబోయిన నాగరాజు, సజ్జ రామకృష్ణ, మున్నంగి నాగేశ్వరరావు, కే.ఉప్పలమ్మ, తోట లక్ష్మి, తదితరులున్నారు.

లష్కర్ ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తా : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, ఏప్రిల్ 8: లష్కర్ జిల్లా సాధనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. మంగళవారం లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధుల బృందం బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు పాలనను మరింత చేరువలో వచ్చే అసెంబ్లీ సమావేశంలో తీసుకుపోవడానికి ఆనాడు కేసీఆర్ రాష్ట్రంలో పలు జిల్లాలను ఏర్పాటు చేశారని ఆమె గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తప్పకుండ సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానని కవిత హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాయడంతో పాటు కౌన్సిల్‌లో ఈ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని కవిత లష్కర్ సాధన సమితి ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాధం బాలరాజ్ యాదవ్, శైలందర్, సునీల్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, అశోక్ చారి, కృష్ణ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

హ్యాండ్సాఫ్ ఉద్యమం' అంటే ఏమిటి? అమెరికాలో ఏం జరుగుతున్నది..

హిడెవరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);'హ్యాండ్సాఫ్ ఉద్యమం' (ఊజీనిటబ ౧టట ఓనీలవఎవనిబి) అనేది సాధారణంగా ఒక నిరసన లేదా ప్రచారానికి ఉపయోగించే పదం. "హ్యాండ్సాఫ్" అంటే "దాని నుండి మీ చేతులను దూరంగా ఉంచండి" అనే సూచన. ఇది ఒక అంశంపై దుర్వినియోగం, దౌర్జన్యం చేయకూడదని చెప్పే ఉద్యమం. ప్రజల హక్కులు, స్వేచ్ఛ లేదా స్వయం ప్రతిపత్తిని కాపాడాలని కోరుతూ చేసే ఒక ఉద్యమమే 'హ్యాండ్సాఫ్ మూవ్ మెంట్'. ప్రజాస్వామ్య ప్రకియలు, సంస్థలను రక్షించాలనే డిమాండ్ తో, ప్రజల హక్కులను కాపాడాలనే కోరికతో, ప్రజలు తమను అనవసరంగా అదుపు చేయకుండాలని కోరుకోవడమే 'హ్యాండ్సాఫ్ ఉద్యమం' యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

"హ్యాండ్సాప్ ట్రంప్ సర్కార్" ఎందుకు జరుగుతోంది..

అమెరికా చరిత్రనే తిరిగి రాసి మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికన డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి 100 రోజులు కూడా పూర్తి చేసుకోకముందే ప్రజల నుండి పెద్ద ఎత్తున నిరసనలను ఎదుర్కొంటున్నారు. డొనాల్డ్ ట్రంప్ తన రెండవ పదవీకాలాన్ని 2025 జనవరి 20న ప్రారంభించారు. ఈ రోజు, 2025 ఏప్రిల్ 7, వరకు, ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టి 77 రోజులు పూర్తయ్యాయి. 'మేక్ అమెరికా గ్రేట్ అగెయిన్ (ఓజీనివ ంఎవతీతిఇజీ ఉ తీవజీబి ంణజీతిని)' అంటూ ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన ట్రంప్ అనూహ్యారీతిలో గ్యావ్ తర్వాత అనూహ్యారీతిలో అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. ఎన్నికైన మరుక్షణమే పరిపాలనలో దూకుడును పెంచాడు. ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను పెద్ద ఎత్తున్న పెంచాడు. ఇదంతా అమెరికాను బలోపేత శక్తిగా తీర్చిదిద్దడం కోసమే అంటూ సెలవిచ్చాడు. దీనికి తోడు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ప్రత్యక్షంగా అమెరికా ప్రభుత్వంలో కొలువుదీరడంతో పరిణామాలన్నీ ఎ త గ ం గ మారిపోతున్నాయి. అమెరికాలో ప్రస్తుతానికి 'హ్యాండ్స్ ఆఫ్!' ఉద్యమం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు ఆయన సలహాదారు ఎలోన్ మస్క్ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతోంది. ఓ రకంగా చెప్పాలంటే దీనిని ట్రంప్ పాలనపై వ్యతిరేకతగా పరిగణించవచ్చు. 2025 ఏప్రిల్ 5న, అమెరికా అంతటా అంటే అమెరికాలోని మొత్తం 50 రాష్ట్రాల్లో 1,400కి పైగా ప్రదేశాల్లో లక్షలాది ప్రజలు 'హ్యాండ్స్ ఆఫ్!' పేరుతో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలు న్యూయార్క్, అట్లాంటా, బోస్టన్, చికాగో, డల్లాస్, డెట్రాయిట్, లాస్ ఏంజిలిస్ వంటి ప్రధాన నగరాల్లో జరిగాయి. ఈ నిరసనలు రోజురోజుకూ పెరుగుతుండటం ఎటువైపు దారితీస్తుందో తెలియకుండా ఉంది. ఉద్యమం నిర్వహణ. ఈ ఉద్యమంలో సివిల్ రైట్స్ గ్రూపులు, కార్మిక సంఘాలు, వెటరన్లు వంటి వివిధ సంఘాలు కలిసి నిర్వహిస్తున్నాయి. వీరు ప్రభుత్వ విధానాలను 'బిలియనీర్‌ల చేతుల్లోకి వెళ్లడం'గా అభివర్ణిస్తున్నారు.

నిరసనల కారణాలేంటంటే..

ట్రంప్ ప్రభుత్వం సోషల్ సెక్యూరిటీ, మెడికెయిడ్ వంటి సామాజిక సేవలలో కోతలు విధించడం, ప్రవాసులపై కఠిన నియంత్రణలు మరియు నిర్బంధాలు, ప్రభుత్వ సంస్థలను బిలియనీర్‌లకు అనుకూలంగా మార్చడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను హాని చేయడం, ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నాయకత్వంలోని 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (ఊఉఇ)' ద్వారా ప్రభుత్వ ఖర్చులను తగ్గించేందుకు లక్షలాది ప్రభుత్వ ఉద్యోగులను తొలగించడం లాంటివన్నీ ట్రంప్ సర్కారుపై నిరసనలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

ట్రంప్ ప్రభుత్వం ఏమంటున్నదంటే..

ట్రంప్ సామాజిక భద్రతా కార్యక్రమాలను రక్షించడానికి కట్టుబడి ఉన్నారని, కానీ డెమోక్రాట్లు ఈ ప్రయోజనాలను అక్రమ ప్రవాసులకు విస్తరించడం ద్వారా ఈ కార్యక్రమాలను ప్రమాదంలో పడేస్తున్నారని వైట్ హౌస్ ఈ నిరసనలపై స్పందిస్తున్నది.'హ్యాండ్స్ ఆఫ్!' ఉద్యమం అమెరికా ప్రజలు తమ ప్రభుత్వ విధానాలపై అసంతృప్తిని వ్యక్తపరచడానికి ఒక ప్రధాన వేదికగా నిలిచింది. ఈ ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా రూపుదాల్చే అవకాశం లేకపోలేదు. అదే జరిగితే అమెరికా ఆర్థిక వ్యవస్థ తద్వారా ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థలతో పాటుగా అనేక దేశాల వ్యవస్థల్లో మార్పులు జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రజాభిప్రాయానికి ట్రంప్ తలొగ్గుతాడా.. హ్యాండ్సాఫ్ ఉద్యమాలను ఎదుర్కొంటాడా అనేది అతి త్వరలోనే తెలుస్తుంది.

ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించలేదు..కేసీఆర్ ను ఓడించారు

-కానీ పదినెలల్లోనే రేవంత్ ప్రజల్లో పలుచన అయ్యారు
--కాంగ్రెస్ అంటేనే స్కాములమయం
-సొంత మంత్రులు జైలుకు పోయిన చరిత్ర వారిది
-మల్కాజ్గిరి ఏం పి ఈటల రాజేందర్

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించలేదు, కేసీఆర్ ను ఓడించారు కానీ పదినెలల్లోనే రేవంత్ ప్రజల్లో పలుచన అయ్యారని,కాంగ్రెస్ అంటేనే స్కాములమయం అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సొంత మంత్రులు జైలుకు పోయిన వెళ్లి చరిత్ర వారిది రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాసరెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైనారు. నూతన అధ్యక్షుడుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ మమ్ముల్ని గెలిపించండని రాహుల్ గాంధీ అడుగుతున్నారు. మిమ్మల్ని గెలిపిస్తే తెలంగాణలో, హిమాచల్ ప్రదేశ్లో, కర్ణాటకలో ఏం చేస్తున్నారు. లంచం ఇస్తే తప్ప రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీల మీద, చేస్తున్న మోసాల మీద అబిడ్స్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా అని సవాలు చేస్తున్నా. పార్టీలో వైరుధ్యాలు ఉంటాయి.. బీజేపీలో ఇంత కాంపిటేషన్ ఎప్పుడు లేదు. పోటీ పెరుగుతుంది అంటే పార్టీ బలంగా ఉన్నట్టు పార్టీని ఎవరు నడపాలని పెద్దలు నిర్ణయిస్తారు. పార్టీని గెలిపించడంలో భుజం భుజం కలిపి నడుద్దాం. కొట్లాడే వారిదే విజయం. పోరాటమే మనల్ని బ్రతికిస్తుంది దిమ్మ తిరిగాలన్నారు. చోటా మన్ సే కోయా బడా నహీ హో సక్తా.. టూటే దిల్ సే కోయీ కడా నహీ సక్తా.. అని మాజీ భారత ప్రధాని శ్రీ వాజిపేయి గారు చెప్పారు. ఈరోజు వాజపేయి గారి శతజయంతి సందర్భంగా ఆయన మాటలు గుర్తుచేసుకుందాం. లీడర్ ఎదిగిన తరువాత అందరివాడుగా ఉంటారు తప్ప కొందరివాడిగా ఉండడు. మనుషులు కూడా సమాజ పరిణామ క్రమాన్ని పట్టి మారాలి. నాయకుడికి అభిమానులుంటారు.. కానీ పార్టీని కన్నతల్లి అనే భావన ఉండాలి. భాద్యతలు పెరిగే కొద్దీ ఎక్కువ సమస్యలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. ట్లాడడం తేలిక, పనిచేయడం కష్టం. ఎల్బీ నగర్ కి నేను లోకల్. ఇక్కడే హాస్టల్ లో ఉండి చదువుకున్న. ఎన్నో ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో బీజేపీకి బలం ఉంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో పోలైన ఓట్లలో 65 శాతం ఓట్లు సాధించి, 1.06 లక్షల మెజారిటీ సాధించిన నియోజకవర్గం ఎల్బీ నగర్. స్థానికంగా మన ప్రజాప్రతినిధులు ఉండడం వల్లనే ఇది సాధ్యమయ్యింది. నాయకులు ఉంటేనే పార్టీకి పట్టు ఉంటుంది. రేపటి ఙఞఎఇ ఎన్నికల్లో కూడా మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నంబర్ వన్ గా ఉంటుంది.. గ్రేటర్ మీద ఎగిరే జెండా కాషాయ జెండానే. దాన్ని ఆపగలిగే శక్తి ఎవరికీ లేదు., కాంగ్రెస్ ఇచ్చిన హామీల మీద, చేస్తున్న మోసాల మీద అబిడ్స్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా అని సవాలు చేస్తున్నా. రేవంత్ ఐదేళ్లు నిలబడి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేసింది లేదు.. మంత్రిగా పనిచేసిన అనుభవం లేదు. ఇన్ని హామీలు ఎలా ఇస్తారు అని అడిగితే.. మమ్ముల్ని గుడ్డిగా ద్వేషిస్తారా అని విమర్శించారు. కడుపుకట్టుకొని పనిచేస్తే సంవత్సరానికి 40 వేల కోట్లు పెట్టడం పెద్ద సమస్య కాదు అని మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఇవాళ ఎటు పోయాయని అడుగుతున్న. 15 శాతం లంచం ఇవ్వకుండా కాంట్రాక్టర్స్ కి బిల్లులు ఇవ్వడం లేదు. వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మీ ముఖాలకు ప్రభుత్వం నడపడం చేతకావడం లేదు. కాంగ్రెస్ మళ్లీ గెలవదని ప్రజలనుకుంటున్నారు. ఞఖీ ను నమ్మే పరిస్థితి లేదు.వారు చేసినవి ఏకరువు పెడితే.. ప్రజలు ఎన్నటికీ నమ్మరు. డబ్బులు పెట్టి సభలు పెడితే ప్రజలు వారివైపు వస్తారని అనుకుంటున్నారు. ప్రజల హృదయాల్లో కాంగ్రెస్, ఞఖీ కి చోటు లేదు. ముమ్మాటికే ఆదరించేది బీజేపీనే..

శ్రీ చైతన్య అకాడమీ, ఇన్‌ఫినిటీ లెర్న్ 'ఆత్రేయ' ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 8: ఇండియాలో ఫలితాల ఆధారిత అభ్యాసాన్ని పెద్ద ఎత్తున అందిస్తున్న ఏకైక హైబ్రిడ్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ ఇన్‌ఫినిటీ లెర్న్, శ్రీ చైతన్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక నీట్ కోర్సు 'ఆత్రేయ'ను ప్రారంభించాయి. ఇది డిజిటల్ టూల్స్‌తో పాటు రియల్ టైమ్ పనితీరు ట్రాకింగ్‌ను సమగ్రంగా అందిస్తుంది. నీట్ అభ్యర్థులకు ఎక్కువగా సవాలుగా నిలిచేది ఫిజిక్స్. దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతుంది. ఈ కోర్సులోని ప్రత్యేకత ఏమిటంటే, పీ2సీబీజెడ్ ద్వారా ఫిజిక్స్ సెషన్లను రెట్టింపు చేస్తుంది. విద్యార్థులలో కాన్సెప్ట్ బలాన్ని పెంచి నీట్ లో టాప్ ర్యాంకుల కోసం అవసరమైన శక్తిని అందిస్తుంది. గత కొన్ని సంవత్సరాల్లో నీట్-యూజీకు దరఖాస్తుదారుల సంఖ్య స్థిరంగా పెరుగుతుంది. 2020లో 15 లక్షల రిజిస్ట్రేషన్ల నుంచి 2024లో 24 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. గత దశాబ్దంలో శ్రీ చైతన్య అకాడమీ ఒక లక్షకు పైగా డాక్టర్లను తయారు చేసింది. ఏఐఐఎంఎస్ ఢిల్లీ లాంటి ప్రఖ్యాత వైద్య విద్యా సంస్థలలో చేర్పించడంలో కీలక పాత్ర పోషించింది. ఏఐఐఎంఎస్ ఢిల్లీలో 24 శాతం డాక్టర్లు ఈ అకాడమీ నుంచే ఉన్నారు. గత రెండు సంవత్సరాలలో నీట్ ఆల్ ఇండియా ర్యాంకులో ఒకటో ర్యాంకు సాధించిన విద్యార్థులు కూడా ఇక్కడ నుంచే వచ్చారు. శ్రీ చైతన్య అకాడమీ సుస్థిర బోధనా విధానంతో రూపొందించిన ఆత్రేయ 11వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపుదిద్దబడింది. ఇందులో అత్యుత్తమ నీట్ ఫ్యాకల్టీ గైడ్ చేయడం ద్వారా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించే అవకాశాలు మెరుగవుతాయి. ఆత్రేయలో విద్యార్థుల ప్రదర్శనను రియల్ టైమ్‌లో విశ్లేషణ జరుగుతుంది. విద్యార్థులు ఎదుర్కొంటున్న జ్ఞాన లోపాలను గుర్తించి, వారికి సరిపోయే కస్టమైజ్డ్ అభ్యాస పథకాలను సూచించడంలో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ కోర్సులో ప్రత్యేక ఆకర్షణ పీ2సీబీజెడ్ ఫీచర్ ద్వారా ప్రతి రోజు ఫిజిక్స్, కెమెస్ట్రీ, బోటనీ, జువాలజీలకు ఒక్కో దానికి ఒక గంట 15 నిమిషాల పాటు నాలుగు క్లాసులు ఉంటాయి. అదనంగా ఫిజిక్స్ ప్రాక్టీస్ కోసం ప్రత్యేకంగా ఒక గంట సెషన్ ఉంటుంది. దీంతో విద్యార్థులు నీట్ సంసిద్ధతను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం స్ట్రెస్-రిలీఫ్ వర్క్‌షాప్స్, కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఇందులో భాగంగా ఉంటాయి, తద్వారా విద్యార్థుల హోలిస్టిక్ డెవలప్‌మెంట్ సాధ్యం అవుతుంది. ఈ సందర్భంగా ఇన్‌ఫినిటీ లెర్న్ సహ వ్యవస్థాపకురాలు, శ్రీ చైతన్య గ్రూప్ సీఈఓ, డైరెక్టర్ శ్రీమతి సుష్మ బొప్పన మాట్లాడుతూ 'ఆత్రేయ ద్వారా నీట్ కోచింగ్‌ను కొత్త దిశలో తీసుకెళ్లాం. వ్యక్తిగత గైడెన్స్‌కు ఆధునిక ఏఐ టెక్నాలజీని మిళితం చేయడం ద్వారా విద్యార్థుల అభ్యాసాన్ని విప్లవాత్మకంగా మార్చుతున్నాం. మా ఏఐ ప్లాట్‌ఫామ్‌లోని రియల్ టైమ్ అనలిటిక్స్, టాప్ నీట్ ఫ్యాకల్టీతో విద్యార్థుల ప్రగతికి తక్షణ అంచనాలు అందించగలుగుతున్నాం. ఇది వారి ఎంబీబీఎస్ కలను నిజం చేయడంలో సహాయపడుతుంది. నీట్ సంసిద్ధత అంటే కేవలం చదువు మాత్రమే కాదు, భావోద్వేగ స్థిరత్వం కూడా అవసరం. ఆత్రేయలో ఈ రెండింటినీ దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమ ప్రయాణంలో ఏకాగ్రతతో, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లేలా సంపూర్ణ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్నామని' తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌ఫినిటీ లెర్న్ (శ్రీ చైతన్య) వ్యవస్థాపక సీఈఓ ఉజ్జ్వల్ సింగ్ మాట్లాడుతూ 'అభ్యాసం అనేది ఒక ప్రయాణం.

మద్యం స్కాంపై. సిట్ వేసిన రోజు తాడేపల్లిలో ఫైల్స్ దగ్ధం : మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వైసిపి హయాంలో మద్యం అవినీతిపై ?సిఐడి విచారణ జరుగుతోందని ఎపి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పేర్ని నాని కారుకూతలు కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కొల్లు మీడియాతో మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం.. మద్యం విక్రయాల్లో అవినీతికి పాల్పడిందని చెప్పారు. మద్యం స్కాంపై సిట్ కూడా ఏర్పాటు చేశామని వెల్లడించారు. సిట్ వేసిన రోజు తాడేపల్లిలో ఫైల్స్ దగ్ధం చేశారని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు రోగనిరోధకశక్తి పెరుగుతుంది : మంత్రి సత్యకుమార్

అమరావతి ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తల్లిపాలతో బిడ్డకు రోగనిరోధకశక్తి పెరుగుతుందని ఎపి వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. అనంతపురం సర్వజనాసుత్రిలో తల్లిపాల బ్యాంకును సత్యకువార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తల్లిపాలు తాగిన బిడ్డలకు గర్భాశయ, రొమ్ము కాన్సర్ల ముప్పు ఉండదన్నారు. పది నెలల్లోనే ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీ చేపట్టామని, సమన్వయలు పరిష్కరిస్తున్నామని సత్యకుమార్ చెప్పారు. బోధనాసుపత్రుల్లో సిబ్బంది ఖాళీల వ్యవహారం వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్